వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 18, ఆగష్టు 2025 | 16 పేజీలు




## నగరం ముంపునకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక

9వ పేజీలో...



# మధ్య వర్తిత్వం వివాదాలకు.. పరిష్కారం

### హైకోర్టు న్యాయమూర్తి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి

మధ్యవర్తిత్వం అనేది కక్షిదారులు ఐచ్ఛికంగా సహకరించుకొని వివాదాలను పరిష్కరించుకొనే ఒక ప్రక్రి హైకోర్టు న్యాయమూర్తి మరియు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి అన్నారు.మధ్యవర్తిత్వం ద్వారా కోర్టుల లోని కేసులను గణనీయంగా తగ్గియాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్ కోషి పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ మరియు మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన మధ్యవర్తిత్వం యొక్క భావన మరియు సాంకేతికతల పై సాధికారత పొందిన న్యాయవాదులకు "40" గంటల శిక్షణా కార్యక్రమం యొక్క వివరణ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ పాల్గొన్నారు. ఆదివారం హన్మకొండ సుబేదారిలోని డి.సి.సి. బ్యాంక్‌లో జస్టిస్ పి. సామ్ కోషి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ కార్యనిర్వాహక చైర్మన్ మాట్లాడుతూ "మధ్యవర్తిత్వం ప్రపంచీకరించబడిందని, మధ్యవర్తిత్వం కోర్టుల భారాన్ని చాలా వరకు తగ్గిస్తుందని వ్యక్తం చేశారు.

హన్మకొండ బ్యూరో, ఆగష్టు 17, ప్రభాతవార్త

శిక్షణ పొందిన మధ్యవర్తులు వారి అపారమైన అనుభవంతో న్యాయవాదులను మధ్యవర్తిగా మెలకువలు నేర్పుతారని సూచించారు. మధ్యవర్తిత్వం మొత్తం చట్టపరమైన ప్రక్రియ ద్వారా వెళ్ళకుండానే పార్టీల వివాదాలను పరిష్కరించడానికి అవకాశాలను అందిస్తుంది. కార్పొరేట్లు, వ్యాపారాలు !! కంపెనీలు మొదలైనవన్నీ వారి వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు అని తెలిపారు. మధ్యవర్తిత్వం మరియు రాజీ అనేది



2 లో..



2 లో..

# నాణ్యతా.. నీ చిరునామా ఎక్కడా..?

- -కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు
- -నిర్మాణ దశలోనే బీటలు వారిన లడ్డు ప్రసాద భవనం..
- -కండ్లకు గంతలు కట్టుకున్న సంబంధిత అధికారులు..!
- -అందినంతా దండుకో..అందకుండా పారిపో...
- -కాళేశ్వర అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్‌ల ఇష్టారాజ్యం

**కాళేశ్వరం, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే నెలలో సరస్వతి పుష్కరాలు తెలంగాణ ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించింది. అభివృద్ధి పనులకు గాను 35 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించింది. అందులో భాగంగానే దేవస్థానం ప్రాంగణం సీసీ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా సీసీ రోడ్డు పనులలో నాణ్యత లోపించదనడంలో ఎలాంటి సందేహం



16వ పేజీలో...

- రైతు కుటుంబాలకు ఆర్థిక ఆసరా
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# రైతులకు బీమా.. కొండంత ధీమా..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రైతు అకాలమరణం సంభవించినప్పుడు రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవితబీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని, ఏకారణంతోనైనా రైతు చనిపోతే, నామినీకి

## మధ్య వర్తిత్వం వివాదాలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)

రెండు పార్టీల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి సమర్థవంతమైన సాధనం, ఇరువైపుల నుండి ఎటువంటి బాహ్య ఒత్తిళ్లు లేకుండా వారి వివాదాలను పరిష్కరించుకోవడానికి వారికి ఒక వేదికను అందిస్తుంది అని తెలిపారు. మధ్య వర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుంది మరియు వారి మధ్య శాంతి మరియు సామరస్యాన్ని తెస్తుంది. ఇది కక్షిదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో మధ్యవర్తిత్వం వేగంగా అభివృద్ధి చెందడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు సేవలను అందించాలని సూచించారు. ఈ 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని న్యాయవాదులు సద్వినియోగ పరచుకొని, మెళకువలు నేర్చుకొని కోర్టులలోని కేసుల కక్షిదారులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదుర్చుకునే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జే శ్రీనివాసరావు మాట్లాడుతూ " కక్షిదారులు తమంతట తామే వాళ్ల కోపతాపాలను వదిలిపెట్టుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా మధ్యవర్తిత్వం పనిచేస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం అత్యధిక వివాదాలను పరిష్కరించుకోవడానికి సహాయపడుతుంది అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా వాణిజ్య సంబంధాలు, వ్యక్తిగత సంబంధాలు చెడిపోకుండా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ బి పట్టాభిరామా రావు ఇతర జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్స.జనార్ధన్, బైరపాక జయాకర్,, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, పులి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా.. నీ చిరునామా ఎక్కడా..!

(మొదటి పేజీ తరువాయి..)

లేదు. కార్యనిర్వాహణ అధికారి కార్యాలయం ముందు సీసీ రోడ్డు పగుళ్లు తేలి గుంతలతో దర్శనమిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే పుష్కర అభివృద్ధి పలు పనులలో నాణ్యత లోపించిందని, సదరు కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మిస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనె చెప్పుకోవచ్చు. నూతనంగా నిర్మిస్తున్న లడ్డు ప్రసాదం భవనం నిర్మాణ దశలోనే బేస్‌మెంట్ బీటలు వారి దర్శనమిస్తుంది. నిర్మాణ దశలోనే లడ్డు ప్రసాదం భవనం కూలిపోయేలా ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-పర్యవేక్షణ కరువు..**

సదరు కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను నాసిరకంగా నిర్మిస్తున్న ఆలయ అధికారులు పనులను పర్యవేక్షించకుండా ఉండడంలో ఆంతర్యమేమిటో అంతుచిక్కకుండా పోయింది. నాసిరకంగా నిర్మిస్తున్న సదరు కాంట్రాక్టర్లపై ఆలయ అధికారులు చర్యలు తీసుకోకపోగా వారితో ములాఖత్ అయినట్టు గుసగుసలు వినిపించడం గమనార్హం. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శ్రీకాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలని ఆలయ అధికారులను ఆదేశించిన విషయం తెలిసి కూడా అట్టి అభివృద్ధి పనుల విషయంలో అధికారులు అలసత్వంతో పట్టించుకోకపోవడం కొస మెరుపు.

**-అందినంత దండుకో..అందకుండా పారిపో...**

సరస్వతీ పుష్కరాలకు పలు అభివృద్ధి పనుల కొరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కాళేశ్వరం దేవస్థానంపై ప్రత్యేక శ్రద్ధతో 35 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్టి తెలంగాణలో కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయానికి కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించారు. వారి ఆదేశాలను బేకాతరు చేస్తూ కాంట్రాక్టర్‌లు అభివృద్ధి పనులను మాత్రం మూన్నాళ్ల ముచ్చటగా నిర్మిస్తున్నారు. పర్యవేక్షించే అధికారులు లేక కాంట్రాక్టర్‌లు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిపోయింది. అభివృద్ధి పనులను నాసిరకంగా నిర్మించి అందినంత దండుకో అందకుండా పారిపో అనే చందంగా కాంట్రాక్టర్ల తీరు ఉందని భక్తులు, గ్రామస్తులు చెప్పకనే చెబుతున్నారు. అభివృద్ధి పనులను నాసిరకంగా నిర్మిస్తున్న సదరు కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకొని, అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మించేలా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# యూరియా కొరతపై రాజకీయం సరికాదు

వేములవాడ, ప్రభాతవార్త.



యూరియా కొరతపై రాజకీయం చేయటం సరికాదని వేములవాడ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్‌తోపాటు పాలక వర్గ సభ్యులు అన్నారు. వేములవాడ ప్రాథమిక సహకార సంఘం పరిధిలో యూరియా కొరత ఉందని చెప్పగానే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ ప్రాథమిక సహకార సంఘం సమీపంలో వారు మాట్లాడారు. శుక్రవారం రాత్రి శ్రాతాజుపల్లిలో ఓ రైతు జన్మదిన వేడుకల్లో యూరియా సంచిని గిఫ్ట్‌గా ఇవ్వటం ప్రభుత్వాన్ని బధునాం చేయడమేనని అన్నారు. బర్త్ డే వేడుకల్లో సింగల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొనడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు యూరియా సరఫరా చేయడంలో ముందుండి సహకరించాలి కానీ ఇలా జన్మదిన వేడుకల్లో యూరియా కొరత ఉన్నట్లు, గిఫ్ట్‌గా యూరియా బస్తా ఇవ్వటం అందులో చైర్మన్ పాల్గొనడం సరికాదన్నారు. రైతులకు అందుబాటులో ఉండి యూరియాను సరఫరా చేయాల్సిన బాధ్యత చైర్మన్‌పై ఉందన్నారు. వేములవాడ పరిధిలోని చెక్కపల్లి, వట్టెంల గోదాముల్లో ఇప్పటికే యూరియా బస్తాలను సరఫరా చేశామని వారు గుర్తు చేశారు. ఇంకా రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహాయంతో రైతులకు అందజేస్తామన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డి.జే యజమనులతో ఆదివారం సమావేశం నిర్వహించి డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..... నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్‌తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన

కొనరావుపేట ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్ మీకోసం అనే కార్యక్రమాన్ని ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రత సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, సిఈఐఆర్ పోర్టల్ తదితర అంశాలపై ఎస్సై అవగాహన కల్పించారు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్,ఓటీపీ మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు ాదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

## బస్సు ప్రయాణానికి కరెంట్ తీగల అంతరాయం

### -నిలిచిన బస్సు.. పట్టించుకోని సెస్ అధికారులు

ప్రభాతవార్త కొనరావుపేట:



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో కోరుట్ల ఎల్లారెడ్డి పేట రూట్ లో నడిచే కోరుట్ల డిపో బస్సు నిలిచి పోవడం మూలంగా రెండు జిల్లాల ప్రయాణికులకు అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారు. మరిమడ్ల లో గల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు కూడా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి నెల రోజులు గడుస్తున్న కానీ బస్సు నడపడం లేదు. దానికి కారణం రోడ్డుకు అడ్డంగా కరెంటు తీగలు క్రిందికి వ్రేలాడుతున్నాయి. ఎన్ని సార్లు కరెంట్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు, గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైన కరెంట్ అధికారులు స్పందించి రోడ్డు పునరుద్ధరించాలని కరెంట్ తీగలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్వహిందూ పరిషత్ గోరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ లో విశ్వహిందూ పరిషత్ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం, ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ గోరక్ష సహ ప్రముఖ ఆకారపు కేశవరావు హాజరై మాట్లాడారు.. హిందువులు గో ఆధారిత వ్యవసాయం, గో ఆదారిత ఉత్పత్తులు ఉపయోగించాలని సూచించారు. విదేశీ ఉత్పత్తులకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నామని ఇప్పటికైనా హిందువులు గోమాతను సంరక్షి ంచుకొని గో ఆధారిత ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కపల్లిలో మెగా కంటి చికిత్స శిబిరం

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వేహించనున్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమున్న వారికి రేకుర్తి దవాఖానాలో ఉచిత కంటి ఆపరేషన్లు చేసి వారి గ్రామాలకు పేషంట్లను అంబులెన్స్‌లో చేర్చుతారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ప్రజలు పాల్గొనాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య కోరారు.

# బిఅర్ఎస్ మండల యూత్ అధ్యక్షునిగా అశ్వీన్

## గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్

నెల్లికుదురు,ఆగష్టు 17, ప్రభాతవార్త





బిఅర్ఎస్ మండల పార్టీ యువజన విభాగం మండల అద్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఎచ్ అశ్వీన్‌ను, నెల్లికుదురు బిఅర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వరిపెల్లి వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని,నియామకానికి సంభందించిన పత్రాలను అందచేసినట్లు మండల పార్టీ అద్యక్షులు పరిపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రేస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లో ఎండగడ్తూ, రాబోవు ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి యూత్ విభాగం బిఅర్ఎస్ పార్టీకి సైనికుల్లా పనిచేసి బిఅర్ఎస్ పార్టీని,పార్టీపై ఎన్నికల్లో నిలపడ్డ అభ్యర్దుల గెలుపులో పూర్తిగా భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాద్యక్షులు పులి రామచంద్రు,మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,ఎంపీటీసి సంఘం మాజీ మండల అద్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అద్యక్షులు బానోతు బీముడు,యూత్ డివిజన్ అద్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్,మాజీ సర్పంచ్ బిక్కునాయక్,నెల్లికుదురు గ్రామశాఖ అద్యక్షులు ఆదిరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,నాయకులు వీరగాని మల్లేషం,నరేడ్ల ప్రవీణ్,పొన్నం రాము,కోంరెల్లీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌కు తోటి సహాచరుల ఆర్ధిక సహాయం

నెల్లికుదురు,ఆగష్టు 17, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బూర్గుల అంబేడ్కర్ ప్రభుత్వ ఉద్యోగిగా విద్యుత్‌శాఖలో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు విద్యుత్‌ప్రమాధానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న నేపద్యంలో నెల్లికుదురు ప్రభుత్వం ఉద్యోగుల సంఘంనకు చెందిన పలువురు ఉద్యోగులు నెల్లికుదురులోని ఆయన స్వగృహాంలో పరామర్శించి,ఆరోగ్య విషయాలను తెలుసుకున్న అనంతరం రూ.5వేలు ఆర్ధిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ప్రభుత్వం ఉద్యోగుల సంఘం బాద్యులు బీరవెళ్ళి వేణుధర్‌రెడ్డి,పులి ప్రసాద్,వెన్నం బాస్కర్,పులి ఉపేందర్,ఎండి సులేమాన్,వేముల రాజేష్,మైసాలు,కెక్కర్ల లక్ష్మన్‌లతోపాటు కుటుంబ సభ్యులు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నెల్లికుదురు,ఆగష్టు 17, ప్రభాతవార్త



పాఠశాల చుట్టు పరిసరాల ఆవరణతోపాటు విద్యార్దులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాద్యాయులు చూడాలని మండల ప్రత్యేక అధికారి మరియన్న అన్నారు.ఆదివారం స్దానిక తహశీల్దార్ చందా నరేష్ కలిసి కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్దులతో కలిసి సహపంక్తి భోజనం చేసి,వంట నాణ్యత,రుచులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ....పాఠశాలలో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలని,పరిశుభ్రమైన నీరు విద్యార్దులకు అందిచేలా చూడాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ,డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు రాకుండా లక్షణాలు కల్పిస్తే స్దానిక వైద్యశాలను సంప్రదించాలని సూచించారు.

# రికవరీ ఫోన్ బాధితులకు అందజేసిన ఎస్ఐ సురేష్

నర్సింహులపేట... ప్రభాతవార్త ఆగస్టు 17..

మండలంలోని వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 50 వేల ఇవ్వగల రెండు ఫోన్లను గుర్తించి రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసినట్లు నరసింహుల పేట ఎస్ఐ సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని దీని ద్వారా మంచి ఫలితాలు రావడం జరిగిందని ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ నందు నమోదు చేసుకొని మీ సేవ ద్వారా దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచార ఇవ్వాలని సూచించారు దీంతోపాటు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లయితే అట్టి షాపు యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం : మాజీ ఎంపిపి

నెల్లికుదురు,ఆగష్టు 17, ప్రభాతవార్త



రైతులకు యూరియా అందించడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు అన్నారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...గత 10సంవత్సరాల బిఅర్ఎస్ పాలనలో ఏనాడు కూడ ఏ ఒక్క రైతు యూరియా కోసం లైన్లో నిలపడి పడిగాపులు కాసిన సందర్భాలు లేవన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసిఅర్ రైతుల సంక్షేమం కోసం రైతులకు కావల్సిన ఎరువులు,విత్తనాలను రైతులకు అందించిన మహానేతగా కేసిఅర్‌కే గౌరవం దక్కుతుందన్నారు.నేడు మండలం,జిల్లా,రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా అందక రైతులు ఫర్టిలైజర్ షాపుల వద్ద క్యూలో నిలపడినా కూడ యూరియా భస్తాలు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుండటం చూస్తునే ఉన్నామన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వంనకు రైతులను రొడ్డెక్కిస్తున్న చరిత్ర దక్కుతుందన్నారు.ప్రభుత్వానికి ముందుచూపులేకనే నేడు యూరియా కొరత దాపురించిందన్నారు.నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం సొసైటీలో గతంలో సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు సరిపడినంత యూరియా అందివ్వగా పక్క మండలాలకు కూడ యూరియా అందించే వారని,కానీ నేడు సొసైటీ గ్రామాల రైతులకు కూడ యూరియా అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని,తక్షణమే ప్రభుత్వం,ప్రభుత్వం అధికారులు కండ్లు తెరిచి బిఅర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఏలాగైతే యూరియా అందించారో అదే విదంగా యూరియా కొరత లేకుండా అందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో యూరియా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నరసింహుల పేట.... ప్రభాత వార్త ఆగస్టు 17..

నరసింహుల పేట మండలం ముంగిమడుగు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు బత్తిని వెంకన్న గౌడ్ సుభద్ర కుమారుడు రామకృష్ణ గౌడ్ అండ్ గౌతముల వివాహ వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

నెల్లికుదురు, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాప్రధానోపాధ్యాయులు రాందాస్ అధ్యక్షతజరిగిన సమావేశంలో దూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్ధులు సైకిళ్ళు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్ గారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల పిల్లల అభివృద్ధి కోసం, ఉన్నత పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచటం కోసం పూర్వ విద్యార్థులు సైకిళ్ళను పంపిణీ చేయటం గొప్ప విషయం అని అభినందించారు.పూర్వ విద్యార్థులు రామరాజు, హరీష్, మహేష్,అరుణ్ పాల్,షరీఫ్ సైకిళ్ళను పంపిణీ చేశారు.వారికి సైకిళ్ళ పంపిణీ విషయంలో బీసు యాకన్న,కావేటి శ్రీను సహకరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ,ఉపాధ్యాయనీ బృందం, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపీసీ అధ్యక్షులతో పాటు, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్క బస్తా అయినా ఇయ్యండి సారు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 17

మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో 10 టన్నుల యూరియా ఆదివారం రైతులకు అందుబాటులోకి వచ్చింది దీంతో ఆధార్ కార్డు, పాస్ పుస్తకాలను తీసుకొని రైతు వేదికకు రైతులు పెద్ద సంఖ్యలో తరలీవచ్చారు. ఉదయం నుంచే క్యూ లైన్ లో ఉన్నారు. అయితే అక్కడ బ్యాగులు తక్కువగా ఉండడం, రైతులు వందల సంఖ్యలో రావడంతో అందరికీ సరిపోవని పంపిణీ నిలిపివేశారు.దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక్కసారిగా కేసముద్రం, తొర్రూరు వెళ్ళు ప్రధాన అర్ధదారిపై రాస్తారోకో చేపట్టారు. సమాచారం తెలుసుకున్న కేసముద్రం ట్రైని ఎస్సై నరేష్ సిబందితో ఘటన స్థలానికి చేరుకొని రెండు రోజులలో మరోలోడు వస్తుందని సిబ్బంది రైతులకు నచ్చ చెప్పడంతో శాంతించి నిరాశతో ఇంటికి వెను తిరిగారు ఆశతో వస్తే ఒక్క బస్తా ఇవ్వకుండా పంపారని మండిపడ్డారు

**రైతులకు సరిపడా యూరియా అందిస్తాం**
**ఏవో భూక్య మహేందర్**

మండలంలోని ప్రతి గ్రామంలో వివిధ పంటలు వేసుకున్న రైతులకు సరిపడా యూరియా రెండు, మూడు రోజులలో అందిస్తాం, యూరియా ఎక్కువగా రావట్లేదన్న తప్పుడు సమాచారాన్ని రైతులు నమ్మి భయభ్రాంతులకు గురి కాకుండా మనోధైర్యంగా ఉండాలన్నారు..






# భక్తాంజనేయ ఆలయంలో ఏకాహం

**-24గంటల అఖండ భగవన్నామస్మరణ**

కాటారం, ఆగష్టు 17, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ దేవాలయంలో ఏకాహం 24గంటల అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమాన్ని నియమనిష్టలతో నిర్వహించారు. శ్రావణం మాసం సందర్భంగా అనాధిగా వస్తున్న ఆధ్మాత్మిక కార్యక్రమం ఏకాహం 24గంటల అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమంను శ్రావణ బహుళాష్టమి శ్రీకృష్ణ జన్మాష్టమిన శనివారం ఉదయం 9:30కు ప్రారంభించి ఆదివారం ఉదయం 9:30 వరకు ఆధ్మాత్మిక వాతావరణంలో భగవన్నాస్మరణ చేస్తూ చక్కని మాధుర్య ప్రదమైన భక్తి కీర్తనలతో భక్తాంజనేయ స్వామి వారికి భక్త బృందం వైభవోపేతంగా



స్వరాభిషేకం నిర్వహించారు. సత్ భగవత్ కార్యక్రమం ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి గారెపల్లి, పరిసర ప్రాంతాల భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఏకాహం కార్యక్రమం అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భక్తాంజనేయ భజన మండలి అధ్యక్షులు గౌరోజు శ్రీనివాస్, గౌరోజు సంతోష్, పుల్లూరి నాగేశ్వర్ రావు, బొల్లం సతీష్, జంబోజు రాజు, ఇప్ప శశి పటేల్, దేవు నాయక్, కంసోజు చందు, చందా భాస్కర్, తోట శ్రావణ్, బీమల మల్లయ్య, గౌరోజు రోషయ్య, మాచర్ల మల్లేష్, అడువాల సమ్మయ్య, నారాయణ, చిన్న సమ్మయ్య, మంత్రి ప్రభాకర్, మద్ది నితీష్, అల్లాడి చంద్రమౌళి, అక్కపాక వెంకటేష్‌లతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు అవినాష్, భక్తులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

**-మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్**

మహదేవపూర్, ఆగష్టు 17, ప్రభాతవార్త



పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ పేర్కొన్నారు. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళల్లో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు ఈసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పశువుల యజమానులకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే గ్రామ పంచాయతీ, పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్**

మహదేవపూర్, ఆగష్టు 17, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని సూరారాం అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ సిబ్బందితో కలిసి సూరారం అటవీ ప్రాంతంలో గాలించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించినట్లు తెలిపారు. పోలీసులను చూసి పారిపోతున్న తరుణంలో ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.4,430/-, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పాడి పంటలు సమృద్ధిగా పండాలి

**-ప్రజలంతా సుఖసంతోషాలతో తులతుగాలి..**

**-కాటారంలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు**

కాటారం, ఆగష్టు 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు ఆదివారం పోచమ్మ బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అమ్మవారికి బోనంను సమర్పించేందుకు డప్పుచప్పుళ్ల మధ్య పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలు దేరి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, అదేవిధంగా ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా డప్పుచప్పుళ్లతో బోనాలను నిర్వహించుకోవడంతో ఎస్సీ కాలనీ వాసులు ఆనందోత్సాహాల నడుమ వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎస్సీ కాలనీ వాసులు బొడ్డు రాజబాపు, బొడ్డు రామకృష్ణ, మారపాక వెంకటి, ఖమ్మంపల్లి రాజయ్య, బొడ్డు సడవలి, బొడ్డు అశోక్, బొడ్డు రాజయ్య, ఎస్సీ కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

కాటారం, ఆగష్టు 17, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన వేమునూరు రవీందర్ రెడ్డి కూతురు అశ్విని-దిలీప్ కుమార్ రెడ్డి వివాహ వేడుకల్లో ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పంతకాని సడువలి, కొండగోర్ల వెంకటస్వామి, గాలి సడువలి, రత్న సౌజన్య, ఉప్పు సంతోష్, గంట శ్రవణ్, కొండపర్తి రమేష్, మానేం రాజబాపు, మేడిగడ్డ దుర్గారావు, జామీర్ ఖాన్, పొడేటి లింగయ్య, కొండా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

**-ప్రశంసా పత్రాన్ని అందుకున్న కానిస్టేబుల్ రాంబాబు**

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త



భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు ఉత్తమ ఉద్యోగిగా శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు వారి విధి నిర్వాహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి ప్రశంస పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రాంబాబుకు ఈ అరుదైన అవకాశం దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టైకర్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా తోటి ఉద్యోగులు, భూపాలపల్లి ప్రజలు కానిస్టేబుల్ రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూరగాయల సాగుతో అధిక లాభాలు

నరసింహుల పేట.,ఆగష్టు 17,ప్రభాత వార్త



కూరగాయల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరి అన్న రైతులకు సూచించారు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో కూరగాయల సాగు పంటల తోటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో కూరగాయలు పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కూరగాయల సాగు చేసే రైతు మందుల యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయమైన రోడ్లు పట్టించుకోని అధికారులు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 17



మండలం పరిధిలోని రోడ్లు అధ్వాన్నంగా మారాయని తెలపడానికి ఇది ఒక ఘటన మండల కేంద్రం నుండి తొర్రూరు వైపు వెళ్తున్న రహదారి గుంతల మయం కావడంతో లోడుతో వెళ్తున్న గ్రానైట్ లారీ గుంతను తప్పించబోయి చెలుకలో పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వాహనదారులకు ప్రజల ప్రాణాలకు ఏమీ జరగక ముందే స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు17, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సూచించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మున్నేరువాగులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో సెల్ఫీల కోసం యువకులు ఉత్సాహం చూపించరాదని, చేపల వేటకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని, ప్రజల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం లోతట్టు ప్రాంత ప్రజల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రం ఏర్పాటు చేసిందని ఎగువ కురుస్తున్న వర్షాలను మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని పోలీస్, రెవెన్యూ, విద్యుత్‌శాఖ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అతివేగంగా ద్విచక్రవాహనాన్ని నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

**-సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** మహబూబాబాద్‌లో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో గుగులోతు ప్రకాష్ తన ద్విచక్ర వాహనంపై రైల్వే స్టేషన్‌కు వస్తుండగా మార్గమధ్యలో మంజీర వాటర్‌ప్లాంట్ వద్దకు రాగా ఎదురుగా మహబూబాబాద్ నుండి పెనుగొండకు ద్విచక్ర వాహనంపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ ఎం.డి షరీఫ్ అను వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా బైక్‌ను నడిపి ప్రకాష్‌కు టక్కర్ ఇవ్వగా అతడు కిందపడగా కాలికి, ఛాతిపై గాయాలు అయ్యాయి. అతని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనానికి పెనాల్టి వేయడంతో పాటు వారి లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం



**బయ్యారం, ఆగస్టు17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 1200మంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అమరుల సాక్షిగా ఉద్యమ సమయంలో పోలీసుల బూట్ల చప్పుళ్లతో తుపాకి తూటాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించినందుకు అనేకమంది ఉద్యమకారులను సమైక్య పాలకులు జైల్లో నిర్బంధించి కోర్టుల చుట్టూ తిప్పి సంతోషించారమో కాని తెలంగాణ ప్రజలు ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం మరిచిపోవద్దన్నారు. ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని, గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసె ఎత్తలేదని ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడంతో ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకరావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో త్యాగం ఒకరిది, భోగం మరొకరిదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలైన 250చగజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్, ఉద్యమకారులకు పదివేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా వెంటనే ప్రక్రియ చేపట్టాలని నాయిని శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బయ్యారంలో జెసి విస్తృత పర్యటన

**బయ్యారం, ఆగస్టు17, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ సూచించారు. ఆదివారం బయ్యారంలో మండలంలో పెద్దచెరువు, నామలపాడునులో సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గ్రామస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు మండలస్థాయి బృందంతో కలసి చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యాత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, కిరణ్‌కుమార్, తహశీల్దారు నాగరాజు, సిఐ రవికుమార్, ఎంపిడివో విజయలక్ష్మి, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి సిబ్బంది ఉన్నారు.



## మానుకోటలో యూరియా కొరత లేకుండా చూడాలి

**-మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే మురళీనాయక్**



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మంత్రి సీతక్కను కోరారు. ఆదివారం మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచించడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందిని అలెర్ట్‌గా ఉంచామన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో రైతులకు సరిపడా యూరియా అందించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని యూరియా సరఫరాలో కావాలనే బదనాం చేస్తుందని ఈ విషయాన్ని యావత్ రైతాంగం గ్రహించాలని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత తెలంగాణలో ఖరీఫ్, రబీ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, దీంతో ఊహించిన దానికంటే ఎక్కువ మొత్తంలో యూరియా అవసరం పడుతుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ యూరియా కొరత ఏర్పడలేదని, కావాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని విమర్శించారు.

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**-డిఎస్పీ తిరుపతిరావు**

**బయ్యారం, ఆగస్టు17, ప్రభాతవార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి తిరుపతిరావు సూచించారు. ఆదివారం బయ్యారం పెద్దచెరువును సందర్శించారు. ప్రజలు వరదనీటిలో మునిగిన కల్వర్టులు, వంతెనలు, రహదారులపై ప్రయాణం చేయవద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇంట్లో నివాసం ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫారాలు తాకరాదన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఎక్కడ విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ముంపుప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలను ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా అత్యవసర సమయాల్లో డయల్ 100ని వినియోగించుకోవాలని తెలిపారు. డిఎస్పి వెంట సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, ఇరిగేషన్ ఏఈ ఉన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** నేడు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి రద్దుచేస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో తెలిపారు. భారీవర్షాల నేపథ్యంలో జిల్లా రెడ్ అలెర్ట్‌లో ఉన్నందున జిల్లాస్థాయి అధికారులందరూ ప్రత్యేక అధికారులుగా నియమించబడి క్షేత్రస్థాయిలో ఉండడం వలన జిల్లాకేంద్రంలో ఎవరు అందుబాటులో ఉండకపోవడం వలన ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించి ప్రజావాణి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చిన్నగూడూరు, ఆగస్టు17, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి భీమ్లానాయక్ అన్నారు. ఆదివారం తహశీల్దారు సంపత్‌కుమార్, ఎంపిడివో యాకయ్య, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఇరిగేషన్ అధికారులతో వరద ప్రభావం ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని, రైతులు, పశువుల కాపరులు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దన్నారు. యువకులు సెల్ఫీల కోసం సహాసాలు చేయరాదన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** అనారోగ్యంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మృతుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. మృతుని బార్య ఇచ్చిన పిర్యాదు మేరకు మృతుడు నాగరాజు(65) పెద్దపల్లి జిల్లా పూసల గ్రామానికి చెందిన వాడని, అతడు గత 20ఏండ్ల నుండి ఇంటిని పట్టించుకోకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్నాడని, అడుక్కొని తింటూ తనకు నచ్చినప్పుడు ఇంటికి వచ్చేవాడని తెలిపారు. ఈ నెల 14న తన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఆదివారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఓట్‌పోస్ట్ పోలీస్ వారు ఆసుపత్రి క్యాంటిన్ వద్ద మరణించి ఉన్నాడని, తన వద్ద ఉన్న ఓపి చిట్టి వద్ద ఉన్న ఫోన్ నెంబర్‌తో బార్యకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. బార్య మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మార్చురిలో ఉన్న మృతదేహం తన భర్తదేనని గుర్తించి అనారోగ్యంతోనే తన భర్త మరణించాడని మృతుని బార్య పూసల లక్ష్మి ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత పోటీ చేయాలి

పులి.దేవేందర్ ముదిరాజ్,మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,పొన్నం.రాజు ముదిరాజ్,మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

స్థానిక ఎన్నికల్లో బీసీఖిలకు 42!! రిజర్వేషన్స్ కల్పించాలి.

బీసీ కులాలకు "మెపా" మద్దతుగా ఉంటుంది.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని మెపా జిల్లా కార్యాలయంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఆధ్వర్యంలోముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి.దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు పొన్నం.రాజు ముదిరాజ్ విచ్చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసి జాతి గౌరవాన్ని, మన సత్తాను చూపించాలని తెలియజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్స్ ను, ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి ముదిరాజ్ సమాజం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం, "మేమెంతో మాకు అంత" వచ్చే విధంగా స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లకు అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని,అలాగే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ అత్యధికంగా స్థానాల్లో పోటీ చేయాలని, బీసీ కులాల అందరికీ మెపా మద్దతుగా ఉంటుందని తెలియజేశారు, ముదిరాజ్ లకు, ముఖ్యంగా బీసీఖి లకు ద్రోహం చేసే పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చివాత పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, కౌశిక్ ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సలేందర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లా కలెక్టరేట్ లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున జిల్లాస్థాయి అధికారు లందరూ ప్రత్యేక అధికారులుగా నియ మించ బడి క్షేత్రస్థాయిలో ఉండటం వలన ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్య క్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# జిల్లా ఉత్తమ సహకార అధికారిగా సర్దార్ సింగ్

రూ.6 కోట్లతో సహకార సంఘాలలో అభివృద్ధి పనులు

జిల్లా రైతుల సంక్షేమమే ఆయన ధ్యేయం

పంద్రాగస్టున మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ






**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా డి సి ఓ సర్దార్ సింగ్ కు 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధికారి అవార్డు వరించింది. ఈ అవార్డును పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. వృత్తినే దైవంగా భావించే ఆ అధికారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సహకార అధికారిగా విధుల్లో చేరినప్పటి నుండి ములుగు జిల్లాలో ఉన్న పిఎసిఎస్ ల పనితీరు మెరుగుపడింది. డి సి ఓ గా సర్దార్ సింగ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12 సహకార సంఘాలలో సుమారు 6 కోట్లతో పక్కా కార్యాలయ భవనాలు, గోదాములు నిర్మించారు. మల్లంపల్లి కొత్త మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయ భవనము, 500 మెట్రిక్ టన్నుల గోదాము, వెంకటాపూర్ మండల కేంద్రంలో మూడంతస్తుల కార్యాలయ భవనము, నల్లగుంటలో 500 మెట్రిక్ టన్నుల గోదాము, ఇంచెర్లల్ కార్యాలయ భవనము, గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో 500 మెట్రిక్ టన్న గోదాము, వస్త్రాలు 1000 మెట్రిక్ టన్నుల గోదాము, ములుగు జిల్లా కేంద్రంలో 1000 మెట్రిక్ టన్న గోదాము, తాడ్వాయి మండలం కాటాపూర్ లో కార్యాలయ భవనము, 300 మెట్రిక్ టన్నుల గోదాము, ఎటురు నాగారము లో ఆఫీసు నిర్మాణా నికి ఐదు గుంటల స్థలం కేటాయింపు, మంగపేట మండలంలో మూడంతస్తుల బిల్డింగు, ఆఫీస్ కాంప్లెక్స్ 1000 మెట్రిక్ టన్నుల గోదాము, రాజుపేటలో ఆఫీస్ బిల్డింగు, వాజేడు లో 8 ఎకరాల ల్యాండ్ కేటాయింపు, నర్సాపూర్లో ఆఫీసు కార్యాలయం భవనం పై అంతస్తు నిర్మాణం, అలాగే ములుగు సొసైటీలో గోల్డ్ లోను, మంగపేట సొసైటీలో గోల్డ్ లోను ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పర్సంటేజీ 12 సంఘాలకు అని 8 సంఘాలను ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా ఏర్పాటు చేయడం జరిగింది ఒక్కొక్క సొసైటీకి ఇప్పటికే రూ. 3 లక్షలు వారి అకౌంట్లో జమ కావడం జరిగింది. అలాగే మొత్తము కేంద్ర ప్రభుత్వం నుండి మరో 30 లక్షల వరకు సొసైటీలకు లబ్ధి చేకూరనుంది. ములుగు డిసిఓ సర్దార్ సింగ్ నిత్యం విధినిర్వహణలో ఉంటూ రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. ప్రతి ఏటా ఖరీఫ్, రబి సీజన్లలో సీఎంఆర్ ధాన్యం విక్రయించడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాడు. రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ కలిగి ఉండాలి ములుగు..డిసిఓ ..సర్దార్ సింగ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ పొంది ఉండాలని ములుగు డిసిఓ సర్దార్ సింగ్ సూచించారు. రైతులు భూసారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని ఆయన అన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన రెడ్కో మాజీ చైర్మన్

ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన గ్రామ వాస్తవ్యులు, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ పిట్టల మధుసూదన్సుజాత ల ఏకైక పుత్రిక అభిజ్ఞ పటేల్ హేమంత్ పటేల్ గార్ల వివాహ మహోత్సవ వేడుకకు టిఆర్ఎస్ పార్టీకి చెందిన ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, తెలంగాణ రాష్ట్ర రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి, టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, వేములపల్లి బిక్షపతి, నునావత్ మహేష్ నాయక్, గండి కుమార్, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మద్రి అంకుస్, ఆరెపల్లి కిషన్, కోడపాక మహేందర్, పాడియా చంటి, కవ్వంపల్లి రాజు, సురేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామి రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు

### క్యూ లైన్ కట్టిన వైనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అంటూ రైతు సంక్షేమం కోసం పాట్లు పడ్డారు. కానీ చివరికి యూరియా కొరతతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. వర్షాలు కురవడంతో రైతులు విస్తృతంగా విత్తనాలు వేసినా, యూరియా ఎరువుల కోసం మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎరువు కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడు తున్నారు. ఒక బస్తా ఎరువు కోసం పడుతున్న అవస్థలు చూస్తే రైతు దుస్థితి అర్థమవుతుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల దుకాణం ముందు రైతులు యూరియా కోసం క్యూ లైన్ కట్టి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులకు యూరియా ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వాపోయారు. ప్రతి ఏడాది ఎరువుల కోసం ఇలాగే క్యూ లైన్ కట్టే పరిస్థితి ఉందంటూ, పంటలు సాగు చేస్తే ఎరువులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం రైతులపై భారంగా మారాయి. రైతే రాజు అని అనుకునేంత గొప్ప స్థాయిలో రైతుల జీవనం లేదంటూ బాధిత రైతులు వాపోయారు.



## రామప్పను సందర్శించిన హైకోర్టు జడ్జి శ్రీనివాసరావు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం హైకోర్టు జడ్జి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉమాశంకర్, హరీష్ లు వారికి స్వాగతం పలికి శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం టూరిజం గైడ్ ద్వారా రామప్ప యొక్క చరిత్ర, ఆలయ విశిష్టత, శిల్పకళా నైపుణ్యం గురించి వివరించారు. రామప్ప దేవాలయం అద్భుతమని, రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం అదృష్టమని కొనియాడారు. వారి వెంట ములుగు జిల్లా జడ్జి సూర్యచంద్రకళ, భూపాలపల్లి జిల్లా జడ్జి దిలీప్ కుమార్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, డిఎస్పీ రవిందర్, సిఐ లు సురేష్, శంకర్, ఎస్సై రాజు, ఆర్ ఐ విజేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



# ఊరట్టంలో నీట మునిగిన పంటలు

భారీవర్షానికి ఉప్పొంగిన జంపన్న వాగు,
వందలాది ఎకరాల్లో నాట్లువేసిన వరినష్టం,
ఎవరొచ్చినా చూసివెల్లడమె, కాని సాయమేది?
ప్రభుత్వం ఈసారైన రైతులను ఆదుకునేనా?,





**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 17)** అకాలవర్షాలకు వాగులుపొంగినీటమునిగితె నష్టం అందిస్తామని ప్రభుత్వం చెబుతుంది, ఈక్రమంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలకు మేడారం సమీపంలోని జంపన్నవాగు పొంగిపక్కనే గలవరిపంటను ముంచింది. నాట్లువేసి వారంరోజులు కూడకాలేదు. ఊరట్టం క్రాస్ నుంచి వాగునీరు పంటసాగు పూర్తిగా నీళ్లలో మునిగి పనికిరాకుండా మురిగింది. అనిరైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు వాగునీళ్లవరదప్రవాహం ఊరి సమీపంలోకి వచ్చిందన్నారు. రెండురోజులు వర్షాలుతగ్గడం మూలంగా వాగు ఉధృతితగ్గిందని తెలిపారు. ఎవరొచ్చినా చూసివెళ్లేవాల్లె కాని పంట నష్టపోయిన,రైతులకు సాయం చేద్దామనే వాళ్లుకరువయ్యరని అంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటె ఊరట్టం రైతులకు పంటలు పోయి నిరాశ్రయులు కావడం జరుగుతుందని తెలిపారు. జంపన్నవాగు వరద ఉధృతితో ప్రవహిస్తె ఎడమవైపున వరదంతా ఊరట్టంవైపున పంట పొలాల్లోకి వరద చేరుతుంది, వారంరోజులకు ఆ నీరంతా ఇంకి పోతుందన్నారు. వేసిన పంటంతా మురిగి పోతుందని తెలిపారు. ..ఈసారైన పంటనష్టం చేసేనా వేలాది రూపాయలు పెట్టు బడిపెట్టి పంటసాగుచేస్తె వాగు ముంచింది. వాగుప్రవాహానికి ప్రతిరైతు సాగుచేసిన పంటనీట మునిగింది ఈసారైన పంటనష్టం అందిందేనా? అని ఊరట్టం కొత్తూరు, కన్నెపెల్లి, మేడారం రైతులు అది కారులను ప్రశ్నిస్తున్నారు. తహశీల్దార్ సురేష్ బాబు సందర్శించి పరిశీ లించారని, వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించలేదన్నారు మార్కెట్ చైర్ పర్సన్, అదనపుకలెక్టర్ ఊరట్టం, మేడారం సందర్శించి నీటమునిగిన పంటను చూసివెల్లారని రైతులు, గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పంటనష్టం అందించాలని కోరారు.పంటనష్టం అందిస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. ..కరకట్ట నిర్మించాలని రైతులు విజ్ఞ‌_!!!!!!!!!!! వాగులు పొంగితె పంటలు మునుగకుండా కరకట్ట నిర్మించాలని పలుగ్రామాల రైతులు కోరుతున్నారు. ప్రతీసారి వర్షాకాలం ఇదేపరిస్థితి నెలకుంటుంది. అధికారులు రావడం చూసెవెల్లడం కరకట్ట నిర్మించాలని ఊరట్టం మేడారం, కొత్తూరు, కన్నెపెల్లి, నార్లాపురం గ్రామాల ప్రజలు, రైతులు కోరారు. ప్రభుత్వం కూడ కరకట్టనిర్మాణానికి ఈవేసవిలొ నిర్మిస్తామని తెలిపింది. అధికారులే పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.¯ ంతుల మొరను అలకించడం లేదని, పిబ్రవరిలో మహజాతర ఉంటుంది ఖరీఫ్ సాగు యాసంగి పంటవేయ వద్దని అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలొ వాగుపొంగి నీటమునుగు తుంది. నష్టపోతాము, యాసంగిసాగుచేస్తె జాతరని సాగుచేయవద్దంటారు. రెండువిధాలుగా నష్టపోతున్నామని తెలిపారు. పరిహారం మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్



**కట్టంగూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త,** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా మండలం లోని ఐటిపాములకు చెందిన పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ను నియమిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ గతంలో కట్టంగూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయన చేసిన పార్టీ సేవకు గుర్తింపుగా జిల్లా కమిటీలో కీలక పదవి దక్కిందని పలువురు బిజెపి నాయ కులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో, నకిరేకల్ నియోజక వర్గంలో, కట్టంగూరు మండలంలో బిజెపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ చేపట్టే ప్రతి కార్య క్రమాన్ని దిగ్విజయం చేయుటతోపాటు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలన్నీ ఇంటింటికి తిరిగి వివరించేలా కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నక్రేకంటి మొగిలయ్య, బీజేపీ రాష్ట్ర, నాయకులకు ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## శోకసంద్రంలో కూడా మానవసేవే లక్ష్యంగా నేత్రదానం

**నార్కెట్ పల్లి ప్రభాకర్ ఆగస్టు 17** ఇంటి పెద్ద కాలం చేసినప్పటికీ ఆయనని ఎత్తిన విలువలను కొనసాగిస్తూ తనయుడు నేత్రదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకట్ల నరసింహ తండ్రి కుకుట్ల బిక్షం రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ విద్యా శాఖ, అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మృతి చెందిన కుకట్ల బిక్షం నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారిచే స్థాపించబడ్డ ఐ డొనేషన్ సెంటర్ ఆయన కుటుంబ సభ్యులకు పెద్ద కుమారుడు కూకట్ల నర్సింహా (మండల విద్యాశాఖ అధికారి నార్కట్పల్లి) స్వప్న,చిన్న కుమారుడు అడ్వకేట్ కూకుట్ల రమేష్ డా. జ్యోతి (నల్గొండ),పెద్ద కూతురు పేరం భారతి రామస్వామి, చిన్న కూతురు గోలి అనిత శంకరయ్యలను సంప్రదించి మరణానంతర నేత్రదాన విశిష్టతను వివరించగా, తీవ్ర మనోవేదన లో ఉండి, వర్ణనాతీతమైన బాధాకర సమయంలో కూడా వారు నేత్రదానానికి అంగీకరించారని ఇది నేత్రదానంపై ప్రజలకు ఉన్న అవగాహనకు సూచన అని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.ఇప్పటివరకు తమ సంస్థ ద్వారా 5 పార్థివ దేహ దానాలను మరియు 163 నేత్రదానాలను చేయించుట ద్వారా 326 కంటి పొరలను సేకరించి 326 మందికి పైగా కార్నియల్ అందులకు కంటిచూపు అందించ గలగటంలో మా వంతు సేవ చేయగలిగామని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నల్గొండ వారి సహకారంతో ఈ సామాజిక సేవా కార్యక్రమాలను తాము చేపడు తున్నామని ప్రజల సహకారం ఎంతో గొప్పగా ఉందని, స్వర్గస్తులైన వారి ఇంట ఎంతో విషాద ఛాయలు ఉన్నప్పటికీ వారంతా ముందుకు వచ్చి నేత్రదానాలు చేయించడంతోపాటు శరీర దానాలు కూడా ఇవ్వటం చాలా గొప్ప విషయమని ట్రస్ట్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. ఒక చక్కటి ఉదాహరణ అని కార్నియా అంధులకు కంటి చూపును ప్రసాదించే ఈ గొప్ప కార్యక్రమానికి ముందుకు వస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఒకరి నేత్రదానం ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటి చూపుని ఇవ్వటమే కాకుండా ఆ కుటుంబంలో సంతోషా లను నింపుతుందని కులం, మతం భేదం లేకుండా, ఈ కుటుంబాల వారికి, ఆ నేత్రదాత భగవంతుడిగా మారతారని ఐ డొనేషన్ సెంటర్ సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏమారి శైలజ తెలిపారు.నేత్రదాతలకు అవసరమయ్యే ప్రీజర్ బాక్స్ ను అలానే పార్థీవ దేహాన్ని తరలించే అంబులెన్స్ ను ఎల్ వి సేవా సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు ఎల్ వి కుమార్ గారు తెలిపారు. నేత్రదాతలకు, ఐ బ్యాంక్ టెక్నీషియన్ బచ్చల కూర జానీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయ కుమార్, మరియు వివిధ డాక్టర్లు తదితరులు ధన్య వాదాలు తెలిపారు. నేత్రదానం అవయవ దానం పై అవగాహన కొరకు తమ కోఆర్డినేటర్ లు కోట సరిత ను 9640807775 లేదా చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ల వద్ద సంప్రదించాలని తెలిపారు.

# ఏటూర్‌నాగారం వార్త

## కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద వాహనాలు రద్దీ

**ప్రభాత వార్త కేతేపల్లి ఆగస్టు 17**



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద ఆదివారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ పెరిగింది, కొన్ని రోజులుగా వరుస సెలవు రావడంతో హైదరాబాద్ నుంచి గ్రామాలకు ప్రయాణమైన వాహన దారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి హైదరాబాదుకు తిరిగి ప్రయాణం చేస్తున్నారు, ఈ క్రమంలో కొర్లపహాడ్ టోల్గేట్ వద్ద వాహనాలు భారీగా పెరిగాయి, వాహనాల రద్దీ సమయంలో క్యూలైన్లు పెంచాలని వాహనదారులు కోరుచున్నారు, టోల్ గేట్ల వద్ద ఎక్కువ సమయం వృధా అవుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## గురుమూర్తి నేతకు నివాళులర్పించిన దైద రవీందర్

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 17**



ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం పద్మశాలి కాలనీ కి చెందిన కొలను గురుమూర్తి నేత అనారోగ్యంతో మృతిచెందగా వారి మృత దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ , ఈ కార్యక్రమంలో వంటపాక సతీష్, రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసికి తగ్గిన వరద ప్రవాహం

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 17**



నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది, ప్రస్తుతం ఇన్ఫ్లో 5.64.26 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 4.208, 46 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు గాక ప్రస్తుతం 642 45 అడుగుల వద్ద ఉంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుత 3.79 టీఎంసీల నీటి నిల్వ ఉంది, రెండు క్రస్ట్ గేట్లను రెండు అడుగుల మేరకు ఎత్తి ఉంచినట్లు ప్రాజె

## పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**నార్కెట్ పల్లి ప్రభాకర్ ఆగస్టు 17** మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా తమ తమ గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాల అందించాలని, కోరారు చెరువుగట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్. పాఠశాల ఆవరణంలో ఉన్న తరగతి గదులకు పెయింటింగ్ వేయిస్తానని మాట ఇచ్చి ఆదివారం పాఠశాల గదులకు పెయింటింగ్ వేయించారు. ఇచ్చిన మాట మేరకు తరగతి గదులకు పెయింటింగ్ వేయించి విద్యార్థుల ఆనందానికి కారణమైన రమేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంతగానో అభినందించారు.అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

# మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఆగస్టు 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ములుగు జిల్లా కేంద్రంలోని జంగేడు స్టేడియంలో ములుగు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క ) చేతుల మీదుగా వరంగల్ టు డిపోకు చెందిన డి ఎం ఆఫీస్ సూపరిండెంట్ ఎం. సురేష్ బాబు, అసిస్టెంట్ డిపో క్లర్క్ కే. శ్యాంసుందర్, కండక్టర్ డి. రవీందర్, డ్రైవర్ బి. సారయ్య లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఆర్టీసీలో మహాలక్ష్మి ్ర పథకం విజయవంతంగా అమలు చేస్తు ప్రభుత్వానికి ఆర్టీసీ కి మంచి పేరు తీసుకొస్తున్న ఆర్టీసీ ఉద్యోగులైన డ్రైవర్, కండక్టర్లను అభినందించారు. అలాగే వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆధ్వర్యంలో వరంగల్ టు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ జంగేడు పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన



ఎగ్జిబిషన్లో చెక్కతో తయారు చేయించిన ఆర్టీసీ బస్సులను ఎగ్జిబిషన్లో పెట్టగా మంత్రి సీతక్క ఎగ్జిబిషన్లో చెక్కతో తయారుచేసిన బస్సులను చూసి చాలా అద్భుతంగా ఉందని తయారు చేసిన మరియు చేయించిన అధికారులను అభినందిస్తున్నామని అన్నారు. ఇదే స్పూర్తితో ఆర్టీసీ అధికారులు ఉద్యోగులు పనిచేయాలని అలాగే మహాలక్ష్మి ్ర పథకం ను మరింత ముందుకు తీసుకుపోయి ప్రభుత్వానికి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగుల తో పాటు ములుగు బస్టాండ్ కంట్రోలర్ మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఊహల పల్లకిలో ఆశావహులు

(పరకాల ప్రభాతవార్త)

ఇద్దరు సంతానం కంటే మించి ఉన్నవారు ఎన్నికలలో పోటీకి అనర్హులనే మూడు దశాబ్దాలకు ముందు నిబంధన. అలాంటి నిబంధనను రద్దు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచనను పలు పార్టీల నేతలు స్వాగతిస్తున్నారు. పరకాల ప్రాంత వివిధ పార్టీల నాయకులు ఆ నిబంధనతో గతంలో పోటీ చేయలేకపోయారు. కాగా ఇద్దరు సంతానం నిబంధనను తొలగించేస్తామన్నమాట ప్రస్తుతం రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న నాయకుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్న గ్రామ పంచాయతీల నాయకులు రిజర్వేషన్ ల ప్రక్రియతో ఏటా తేల్చుకోలేని స్థితిని ఎదుర్కొంటున్నారు. ఇద్దరు సంతానానికి కంటే మించి ఉన్నవారు కూడా స్థానిక బరిలో పోటీ పడడానికి సై అంటున్నారు. అలా ఇన్నాళ్లుగా పార్టీకే పరిమితమైపోయిన నాయకులు ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికే బీజేపీ పార్టీ పరకాల సెగ్మెంట్ లో స్థానిక ప్రచారానికి శ్రీకారం చుట్టింది. అలాగే మిగతా ప్రధాన పార్టీలు వార్తల్లోనే స్థానిక సమరానికి పునాదులు వేస్తున్నారు. ముఖ్య నాయకులు తప్ప గ్రామీణ ప్రాంతానికి చెందిన నాయకులెవరూ స్థానిక సమరానికి చలనం లేని విధంగా అచేతనులుగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఆ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలే కారణంగా ఆ పార్టీ శ్రేణులు మిన్నకుండిపోయినట్లు విశదమవుతోంది. ఇక్కడ ఉన్న ఆ పార్టీ వర్గాల్లో అభ్యర్థులుగా ఎవరిని ప్రకటిస్తారోననే సందిగ్ధంతో పాటు రిజర్వేషన్ ల ఖరారు కూడా అనుమానస్పదంగా మారడంతో బయట పడేందుకు నాయకులెవరూ స్థానిక ఊసే ఎత్తడం లేదని ఆ పార్టీ వర్గీయులే చెబుతున్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల రిజర్వేషన్ ఖరారు అనంతరం నిర్వహించే ఎన్నికలలో జరిగే పోలింగ్ లో రిజర్వేషన్ తరువాత ఓట్లే కీలకంగా మారే అవకాశం అధికంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఏసిపి జితేందర్ రెడ్డి చేతుల మీదుగా కాకతీయ మహానంది అవార్డు అందుకున్న ఆర్టీసీ కళాకారుడు రాతిపల్లి సాంబయ్య

ఆగస్టు 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:రాతిపల్లి సాంబయ్య పల్లె పదాలతో హృదయాలను మైమరిపించే గాన గాంధర్వుడు జన రంజక రాగాలతో సమాజానికి చైతన్యం నింపిన రస కిరీటి అని ఏసిపి జితేందర్ రెడ్డి అన్నారు సాంబయ్య కళా సేవకు రోజా క్రియేషన్స్ వారు ఆయనకు కాకతీయ మహానంది అవార్డు నా చేతుల మీదుగా ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని ఏసిపి జితేందర్ రెడ్డి అన్నారు. రోజా క్రియేషన్స్ ఆలేటి శ్యామ్ మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ గా మూడు దశాబ్దాలు సేవలందించిన కర్తవ్య పారాయణుడు, ఏ డి సి గా నేడు ప్రజా హృదయాల్లో నిలిచిన సేవా సింధు. వల్లంపట్ల నాగేశ్వరరావు గారి ప్రేరణతో 2000 సంవత్సరం లోనే కళా దీపం వెలిగింది. మండలం నుండి పల్లె పట్టణం వరకు ఆర్టీసీ ప్రాధాన్యం గురించి పాడిన కళాసేనాని బస్సు ప్రయాణ భద్రతను కాపాడి, ప్రైవేటు వాహన ప్రమాదాలను తెలిపి జన జాగృతిని సల్పిన గాన విహరి అని అన్నారు. ప్రతిపాటలో ప్రజాహిత బోధనను పంచిన మధుర వాక్యం మిత్రుడు, ఆర్టీసీ ఎండి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాల తో గౌరవం పొందిన ప్రతిభావంతుడు, ఆరుగురు ఎండి ల నుండి ఉత్తమ కళా సేవ పురస్కారాలు అందుకున్న కీర్తి శిఖరం అని అన్నారు. కరీంనగర్ జోన్ కళాబృందానికి నాయకత్వం వహించిన గాన యజ్ఞ ధీరుడు పట్నం నుండి పల్లె వరకు కళా సందేశం చాటి 2000 పైగా ప్రదర్శనలు ఇచ్చిన ధీరుడు. రావెళ్ళ రామారావు గారి శిక్షణలో మెరుపుల వెలిగిన సాహిత్య శిఖరం. ప్రతి ఆర్టీసీ వేడుకలో సాంబయ్య గానం వినిపించాలనిపించే గాన చక్రవర్తి. కళామతల్లి ముద్దుబిడ్డగా భక్తి గీతాలతో హృదయాలను మైమరిపించిన వినయ సీమ. కళా సేవలోనూ ప్రజాసేవలోను ఆదర్శంగా నిలిచిన అమర గీత సింహం. ఈ సందర్భంగా సాంబయ్య కళాసేవకు గౌరవార్థం రోజా క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా



కాకతీయ మహానంది అవార్డుతో సత్కరించింది అనిరోజా క్రియేషన్స్ ఆలేటి శ్యామ్ అన్నారు. ఏసీపీ జితేందర్ రెడ్డి, ఆలేటి శ్యామ్ , ఎస్బిఎస్ఐ రావేళ్ళ రామారావు చేతుల మీదుగా కాకతీయ మహానంది అవార్డు ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా రాతిపల్లి సాంబయ్య మాట్లాడుతూ ఆర్టీసీలో కళారూపాల ద్వారా పల్లె నుండి పట్నం వరకు ప్రతి ఒక్కరికి ఆర్టీసీ గురించి, ఆర్టీసీ ఇస్తున్నటువంటి రాయితీల గురించి జానపద పాటల ద్వారా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు కరీంనగర్ జోన్ కళాబృందం గా ఏర్పడి ఆదిలాబాద్ నుండి కరీంనగర్ వరకు పూర్వ ఐదు జిల్లాలు మొత్తం తిరిగి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అని అన్నారు. అందుకుగాను కళ రంగంలో చేసిన సేవలకు గాను రోజా క్రియేషన్స్ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైనటువంటి కాకతీయ మహానంది అవార్డును ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డు రావడానికి నాకు నా బృందానికి సహకరించినటువంటి మా ఎండి కి ఈ డి కరీంనగర్ కి మా రీజినల్ మేనేజర్ విజయ భాను కి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్ కి మా వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ను అని అన్నారు. నాకు ఇచ్చినటువంటి ఈ కాకతీయ మహానంది అవార్డు నాకే కాక నా బృంద సభ్యులందరికీ కూడా వర్తిస్తుందని తెలియజేస్తున్నాను అని కళాతపస్వి సాంబయ్య అన్నారు. ఈ అవార్డు నాకు సహకరించిన ఆర్టీసీ సంస్థకు ఆర్టీసీ కళా సంస్థకు ఆర్టీసీ అధికారులకు సూపర్వైజర్లకు సెక్యూరిటీ సిబ్బందికి డ్రైవర్లకు కండక్టర్లు మెకానిక్ లకు యావత్ ఆర్టీసీ సిబ్బందికి అంకితం అని అన్నారు.

# అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు

ఆగస్టు 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు నాగవెల్లి సారంగపాణి మరణం యావత్ నాయి బ్రాహ్మణు లకు తీరనిలోటని నాయి బ్రాహ్మణ నాయకులు మేడిపల్లి మురళీధర్, జంపాల యుగంధర్, మొగిలిచర్ల శ్రీధర్, సింగారం కమల్ కుమార్ అన్నారు. కడుపు పేదరికం ని అనుభవిస్తూ తన కళ అయిన కోకో లో అంతర్జాతీయ అవార్డు పొందిన అతనికి ఎవరి నుండి, ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదని, నేటికీ వారి కుటుంబం కడు పేదరికంలో గడుపుతుందని అన్నారు. కనీసం ఉండటానికి ఇల్లు లేకుండా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారని అన్నారు. వారి మరణంతో వారి కుటుంబం రోడ్డున పడ్డదని అన్నారు. తక్షణమే వారి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం తరఫున కోరుతున్నామని అన్నారు. ఆదివారం 17 8 2025 రోజున కీర్తిశేషులు నాగవెల్లి సారంగపాణి గారి, (మాజీ అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు) సంతాప సభా కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ ఉద్యోగుల పరపతి సంఘం తరఫున అతని కూతురుకి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ డిపాజిట్ ద్వారా శ్రీ జంపాల యుగంధర్, శ్రీ మేడిపల్లి మురళీధర్, శ్రీ మొగిలిచర్ల శ్రీధర్, శ్రీ సింగారపు కమల్ కుమార్ ల చేతుల మీదుగా అందజేయడం జరిగినది. వారి కుటుంబాన్ని ఆదుకోవటానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# పరకాలలో వికసించిన బ్రహ్మ కమలం

.పరకాల ఆగస్ట్ 17 (ప్రభాత వార్త)



పరకాల పట్టణంలో అరుదైన బ్రహ్మకమలం విరబూసింది. పట్టణంలోని ఆదర్శనగర్కు చెందిన పల్నాటి సతీష్ అనిత ఇంటి ఆవరణలో శనివారం రాత్రి బ్రహ్మ కమలం విరబూసింది. హిమాలయాల్లో మాత్రమే వికసించే ఈ బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో విరబూయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బ్రహ్మకమలం పుష్పానికి హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటే తప్ప ఇంటి ఆవరణలో అరుదైన బ్రహ్మ కమలం విరబూయదన సతీష్ అనిత పరవశించి పోయారు. అరుదైన బ్రహ్మకమలం విరబూయడానికి 25 రోజుల సమయం పడుతుంది. బ్రహ్మ కమలం రాత్రి మాత్రమే విరబూస్తుంది. కమలం విరబూసిన సమయంలో వెదజల్లే సువాసన కొన్ని మీటర్ల వరకు వ్యాపించటం దాని ప్రత్యేకతగా చెప్పుకుంటారు. విరబూసిన బ్రహ్మ కమలం కొన్ని గంటలు మాత్రమే విచ్చుకొని తర్వాత వాడిపోతుంది. బ్రహ్మ కమలాన్ని తిలకించడానికి స్థానికులు పెద్ద ఎత్తున సతీష్ ఇంటికి తరలివెళ్లారు. బ్రహ్మ కమలాన్ని దర్శించుకుని భక్తిభావాన్నిచాటుకున్నారు.

# భవిష్యత్ లో సోషలిజమే మార్గం

ఆగస్టు 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆగస్టు 15,16,17 తేదీలలో కేరళ రాష్ట్రం అలువా నగరంలో వై యం సి ఎ హాల్ లో యంసిపిఐ ( యు) కేంద్ర కమిటీ మూడు రోజుల సమావేశం లు కామ్రేడ్ కేరళ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యం. శ్రీ కుమార్ అధ్యక్షతన జరుగుతున్నాయి. ఈ సమావేశం తొలుత ఇటీవల వృద్ధాప్యం, అనారోగ్యంతో మరణించిన పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర కమిటీ సభ్యులు ఆలిండియా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కేబి శర్మ కి, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి యస్ అచ్యుతానందన్ కి, గాజా లో ఇజ్రాయెల్ దురాక్రమణ దాడిలో మరణించిన పౌరులకు, పిల్లలకు, ప్రకృతి విపత్తులో మరణించిన వారందరికీ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది. సమావేశం ను ఉద్దేశించి యంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం, పెట్టుబడి దారీ విధానం పతనావస్థకు చేరువలో ఉందని అందులో భాగంగానే ఈమధ్య అమెరికా లో అదికారంలోకి వచ్చిన ట్రంప్ అనుసరిస్తున్న యుద్ధోన్మాద విధానాలతో పాటు, సుంకాల పెంపు పేరుతో వాణిజ్య యుద్ధం ప్రారంభం వెనుకాల పతనం అవుతున్న సామ్రాజ్య, పెట్టుబడి దారి, కార్పోరేట్ ఆర్థిక విధానాలు అనేది స్పష్టంగా కనపడుతుంది అని అన్నారు. ఉత్పత్తి పెంచకుండా, ఉత్పత్తి శక్తులు అభివృద్ధి కాకుండా కేవలం దోపిడీ ని ఆధారంగా చేసుకుని ప్రపంచ ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్న అమెరికా దాని మిత్ర దేశాలు చావు దెబ్బ తినటం ఖాయం అని అన్నారు. పాకిస్థాన్ భారత దేశం మద్య, రష్యా, ఉక్రెయిన్ మద్య, పాలస్తీనా ఇజ్రాయిల్ మద్య, ఇజ్రాయిల్, ఇరాక్ మద్య యుద్ధ వాతావరణం సృష్టించిన అమెరికా వాటిని ఎలా నివారించాలో తెలియక నేడు ఆ ఊబిలో నుంచి ప్రపంచాన్ని దారి మళ్ళించే కుట్రతో వాణిజ్య యుద్ధం సాగిస్తున్న తీరు అమెరికా బెదిరింపు లకు రష్యా కానీ, చైనా కానీ చివరకు భారత దేశం కూడా ఎదురు తిరగడం తో అభాసు పాలు అవుతున్న తీరు గమనించాలని దోపిడీ, యుద్ధం పరిష్కారం కాదు అనేది స్పష్టంగా సామ్రాజ్య వాద దేశాలు, పెట్టుబడి దారీ శక్తులు గుర్తించాలని సమస్యలన్నింటికీ సరైన పరిష్కారం సోషలిజం కమ్యునిజం అనే భావన అన్ని దేశాల్లో ప్రజల్లో వస్తుంది అని రానున్న కాలం సోషలిస్టు సమాజానిదే అని అన్నారు. భారత దేశంలో నరేంద్ర మోడీ, అమిత్ షా పాలన కూడా నియంతృత్వ పద్దతిలో ఇంకా ఎన్నో రోజులు సాగవు అని వారి పతనం త్వరలో ఉంటుంది అని కామ్రేడ్ అశోక్ ఓంకార్ అన్నారు. ఈ సమావేశం లో యంసి పిఐ (యు) పోలిట్బ్యూరో సభ్యులు కామ్రేడ్స్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, అనుభవ్ దాస్ శాస్త్రీ, మహేందర్ నేహా, జార్జ్, కృషమ్మాల్, రాజా దాస్, వల్లెపు ఉపెందర్ రెడ్డి, కాటం నాగభూషణం, చంద్ర మోహన్ ప్రసాద్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ కుంభం సుకన్య, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, తూమాటి శివయ్య, శ్రావణి పూడి నాగరాజు, యస్ కే ఖాదర్ భాషా, అన్నీస్ జార్జ్, మహేంద్ర పాండే, హర్మేల్ సింగ్, నిరంజన్ సింగ్, గుర్తేష్ సింగ్, రాజబాబు, భూప్ నారాయణ సింగ్, డెన్నిస్, తనక్పన్, తివారీ, తదితరులు పాల్గొన్నారు.

# నగరం ముంపునకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక**

**వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు సమన్వయంతో పనిచేయాలి**

**భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన**

వరంగల్ బ్యూరో, 17ఆగస్టు , ప్రభాత వార్త

వరంగల్ నగరం ముంపుకు గురికాకుండా ప్రణాళిక ప్రకారం శాశ్వత చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక అధికారులను ఆదేశించారు.ఆదివారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పర్యటించి సమర్థవంతంగా వరద ముంపు ను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రకాళి చెరువు సమీపంలో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్ తదితర లోతట్టు ప్రాంతాల్లో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ గురించి వివరాలు



అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి 12 మోరీల వద్ద వరద నీటి ప్రవాహం పరిశీలించి, అనంతరం చిన్న వడ్డపల్లి చెరువును పరిశీలించి కట్ట మల్లన్న చెరువు నుండి వచ్చే వరద నీటి వల్ల చిన్న వడ్డపల్లి చెరువును ముంపునకు గురయ్యే సమీప ప్రాంతాలు ఎస్ ఆర్ నగర్, సాయి గణేష్ కాలనీ, ప్రజలను సురక్షి తంగా పునరావస కేంద్రాలకు తరలించడం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక అధికారి శశాంక మాట్లాడుతూనగరం లో వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. వరద నీటి తీవ్రత, స్థాయిని అంచనా వేయాల్సిన అవసరం ఉందని, నగరం లోని లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా భద్రకాళి బండ్ ఇన్ లెట్ వద్ద వాస్తవ సామర్థం ఎం? ఎంత ఇన్ ఫ్లో వస్తుంది ? ఎంత ఔట్ ఫ్లో వెళుతుంది? లెవెల్స్ ఇంత ఖచ్చితం గా ఉన్నప్పటికీ ఎందుకు ఔట్ ఫ్లో వెళుతుంది? వంటి విషయాల అధ్యయనానికి ఇరిగేషన్, బల్దియా, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయం తో స్ట్రీమ్ లైన్ చేసుకోవాలని సక్రమం గా లెవెల్స్ , సామర్థ్యాన్ని నిర్వహిస్తూ ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో కు అనుగుణం గా భద్రకాళి నిలువ సామర్థ్యాన్ని పెంచి వరద ముంపు కు గురికాకుండా నీటిని నిలువరించేలా చర్య లు చేపట్టాలని అన్నారు. గ్రీన్ ఏరియా లోకి నీరు చేరకుండా చూడడం తో పాటు లోతట్టు ప్రాంతాలకు వరద ప్రభావితం కాకుండా చూడాలని, నీరు ప్రవహించే గరిష్ఠ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. చిన్న వడ్డేపల్లి ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో కట్ట మల్లన్న చెరువు నుండి చిన్న వడ్డేపల్లి చెరువుకు నీరు చేరే క్రమంలో మధ్యలో గల లోతట్టు ప్రాంతాల్లో ప్రధాన డ్రైన్ లు, స్టాం వాటర్ డ్రైన్ లు లేకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని అంతే కాకుండా ఇన్ ఫ్లో వచ్చినప్పుడు గేట్ లెవెల్స్ మేంటెన్ చేస్తూ వంద ఫీట్ల రోడ్ లో ఉన్న ఎస్ ఆర్ నగర్ ప్రాంతం లో అధిక సామర్థం తో మేజర్( పెద్ద) డ్రైన్స్ నిర్మిస్తే సహజ ప్రవాహం ఎప్పటికపుడు వెళ్ళిపోయే అవకాశం ఉందని అన్నారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపద్యం లో నగరం లోని ప్రతి చెరువుకు సంబంధించి నీటి ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో కు సమాచారం ప్రతి వార్డు ను ఎప్పటికపుడు అప్రమత్తం చేసే సమాచారం వెళ్లేల ఐ సి సి సి కు అనుసంధానం చేస్తూ వాతావరణం లో సంభవించే మార్పులను ఆలారం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ కేవలం చేయాలని వరద నీటి ప్రత్యేకాధికారి అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవికుమార్ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ గోల్కొండ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## మూసి ఉన్న యోగ సెంటర్

**ఇష్టారాజ్యంగా యోగ శిక్షకులు**

భీమదేవరపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్య దృష్ట్యా యోగ సెంటర్ ను ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ ఆసనాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యపాత్ర వహిస్తుందని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలోయోగా సెంటర్లు ఏర్పాటు చేసి ఉదయం సాయంత్రం వేళలో యోగా శిక్షకులను నియమించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో గంట చొప్పున శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించేందుకు శిక్షకులకు గౌరవ వేతనం ఇస్తూ యోగా సెంటర్ ను నిర్మించారు. యోగా సెంటర్ శిక్షకులు తమ ఇష్టారాజ్యంగా ఇష్టం వచ్చిన వేళలో వస్తూ నిత్యం యోగా సెంటర్కు వచ్చే మహిళలకు, యువకులకు, వృద్ధులకు, ప్రతిరోజు నిరాశ మిగులుతుంది. యోగ సెంటర్ చుట్టూ అపరిశుభ్రంగా ఉండడం గమనహర్హం. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని యోగా సెంటర్ ను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి అందుబాటులో ఉన్న శిక్షకులను నియమించాలని యోగ సెంటర్ కు వచ్చే ప్రజలు కోరుకుంటున్నారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని జేఎన్ఎస్ స్టేడియం జరిగిన హన్మకొండ జిల్లా స్థాయి అండర్ 15 ఇయర్స్ వాలీబాల్ బాల బాలికల సెలక్షన్స్ లో ఎల్కతుర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బావుపేటకు చెందిన బి.సిరి, కే.కీర్తన, బి,ఐశ్వర్య, డి. హర్షిత, ఎస్.సౌమ్య బాలుర విభాగంలో ఎం.సంతోష్, జి.రాహుల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం ఎల్.మనోహర్ నాయక్ తెలియజేశారు.వీరు ఈనెల 18వ తేదీ నుండి 19 వ తేదీ వరకు ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన క్రీడాకారులను మరియు పిఈటి సుధాకర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సుజాత, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధుకర్ పి.శ్రీధర్, బి.అనిత, శారద, ప్రభ,ముకుందరెడ్డి, మోహన్ రావు ,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రాజేశ్వర చారి,సిఆర్పి రవికుమార్ అభినందించారు.

## కార్లకు బ్లూ ఫిల్మ్ తొలగించాలి

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత**

వరంగల్ క్రైం ఆగస్టు17 ప్రభాతవార్త

వాహనాలు నడిపే క్రమంలో యజమానులు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం నియమాలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత అన్నారు. ఆదివారం నగరంలో రెగ్యులర్ చెకింగ్ లో భాగంగా ఖమ్మం చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నర్సంపేట రహదారి వద్ద ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల తనికీలు నిర్వహించారు. ప్రయివేట్ కార్లకు ఉన్న బ్లూ ఫిల్మ్ ను తొలగించి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం దస్తావేజులు అన్ని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని వాహనాధారులకు చెప్పారు. నియమాలకు విరుద్ధంగా బ్లూ ఫిల్మ్ అధిక లోడు లాంటివి చేపట్టకూడదని, సీట్ బెల్ట్, నంబర్ ప్లేట్ ఇన్సూరెన్సు పొల్యూషన్ రోడ్ సేఫ్టీ పాటించాలని సూచించారు. లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## సిద్ధాంతం కోసం పోరాడిన ముద్దం శ్రీనివాస్ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 17 ప్రభాతవార్త



నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు.అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, ఎండి యాకూబ్,గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోగ్రీన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన యువకులు

జనగామ టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని రెండో వార్డులోని సాయి రెసిడెన్సీ ప్రెసిడెంట్ స్కూల్ వెనకాల జనగామ పట్టణానికి చెందిన గో గ్రీన్ ఉద్యమం చేపడుతున్న పంతం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో యువకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం కోసం 10వేల మొక్కలు నాటడంకోసం పథకం రూపొందించామని తెలిపారు. ఈ చొరవ గురించి వివరిస్తు గో గ్రీన్ జనగాం అనేది పంతం సాయిప్రసాద్ స్థాపించిన ఒక ఉద్వేగభరితమైన పర్యావరణ ఉద్యమం అన్నారు. దీని లక్ష్యం తెలంగాణలోని జనగామ చుట్టుపక్కల 10వేల



మొక్కలను నాటడం జరుగుతుందని, అటవీ నిర్మూలన, కాలుష్యం, వాతావరణ మార్పుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చొరవ భవిష్యత్ తరాలకు శాశ్వతమైన ఆకుపచ్చ పాదముద్రను సృష్టించడం లక్ష్యంగా ఇది కేవలం తోటల పెంపకం కాదని ఇది చర్యకు పిలుపు అన్నారు. ప్రకృతిని పునరుద్ధరించడానికి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి, మన పొరుగు ప్రాంతాలకు పర్యావరణ సమతుల్యతను తిరిగి తీసుకురావడానికి సమాజం నడిపే ప్రయత్నం అన్నారు. కమ్యూనిటీ ద్వారా పాఠశాలలు, స్థానిక యువజన సంఘాల నుండి పౌర సంస్థలు, స్వచ్ఛంద సేవకుల వరకు, గో గ్రీన్ అనేది ఒక సమిష్టి లక్ష్యం అన్నారు. నాటిన ప్రతిమొక్క ఆశ, స్థితిస్థాపకత సమాజ స్ఫూర్తికి చిహ్నం అన్నారు. ఈకార్యక్రమంలో పంతం వసంత లక్ష్మీ, సిద్ధార్థ, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## స్టేట్‌ఫోటోగ్రఫీలో కన్సోలేషన్ బహుమతి పొందిన గోవర్ధనం వేణుగోపాల్

జనగామ కల్చరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం-2025 పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్తా చిత్రానికి గాను సీనియర్ ఫోటో జర్నలిస్ట్ సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్ కన్సోలేషన్ ఎంపిక కావడం జరిగింది. ఈ



బహుమతిని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19న బషీర్బాగులోని ప్రెస్‌క్లబ్‌లో అందజేయనున్నారు. పలుమార్లు రాష్ట్రస్థాయి అవార్డును గెలుచుకోవడం గమనార్హం. ఈసందర్భంగా గోవర్ధనం వేణుగోపాల్‌కు జర్నలిస్టు సంఘాలు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని చెన్నారావుపేట గ్రామం కోసవాడలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని వేషధారణ లో ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కృష్ణాష్టమి వచ్చిందంటే చాలామంది తల్లులు తమ పిల్లల్ని అల్లరి కన్నయ్యగా రెడీ చేసి ముచ్చట పడుతుంటారు పిల్లల్ని వెన్నదొంగేలా మార్చేయడంతోపాటు చిలిపి కృష్ణునితో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు అలాగే కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కృష్ణ చైతన్య రెడ్డి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో గెలిపొందిన వారికి కృష్ణ చైతన్య రెడ్డికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో యువకులు యువతులు, తల్లులు,చిన్నారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట పిహెచ్‌సిని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ

చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని రికార్డులను రిజిస్టర్లను మందుల గదిని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదు సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ప్రజలకు అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు చేయాలన్నారు ప్రబలకుండా చెత్తాచెదారాలను ఇండ్ల చుట్టూ ప్రజలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి జ్వరాలు రోగాలు వచ్చిన వెంటనే ప్రజలు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య సిబ్బంది శివాజీ శారద పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

ఖానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు దేశగాని సతీష్-జ్యోష్ణల వివాహానికి, మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోట సతీష్ కుమార్తె సుష్మ-శ్రీకాంత్‌ల వివాహ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, బిఆర్ఎస్ నాయకులు వల్లెపు శ్రీను, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదం వ్యక్తి మృతి

నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై ప్రమాదం జరిగి ఓ ద్విచక్ర వాహనదారుడు మృతిచెందిన సంఘటన నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ మూల మలుపు వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన నేతావత్ వెంకన్న(55) తన స్వగ్రామం నుండి తన అత్తవారిల్లు అయిన మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రుద్రగూడెం మూలమలుపు వద్ద అదుపు తప్పి జాతీయ రహదారి పక్కన పడిపోవడంతో తీవ్రగాయాలై మృతిచెందారు. మృతుని భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ తెలియజేశారు.

## బండి సంజయ్‌ని కలిసిన నెక్కొండ మండల రైతులు నాయకులు

నెక్కొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనుల విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన నెక్కొండ మండల రైతులు నాయకులు నాగపూర్ టు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే, 163 జి బ్రిడ్జి నెక్కొండ టూ కేసముద్రం అలంకానిపేట అప్పల్‌రావుపేట వద్ద జరుగుతున్న నిర్మాణం 20 పీట్లకు బదులుగా 14 పీట్లు అతి తక్కువ నిర్మాణంలో చేపడుచున్నరు దీనివలన వచ్చిపోయే పెద్ద వెహికల్ లారీ లోడ్ కావచ్చు వ్యవసాయ పనుల నిమిత్తం ఆర్ వేష్టర్ కావచ్చు కేసముద్రం నెక్కొండ మార్కెట్ లకు పోవు ధాన్యం మిర్చి పత్తి లోడ్ లారీలు పోవడం ఇబ్బందికరంగా ఏర్పడే ప్రమాదం ఉన్నది నిత్యం రద్దీగా ఉండే ఈ యొక్క రహదారి భవిష్యత్తులో మూత పడిపోయే అవకాశం లేకపోలేదు కేవలం ట్రాక్టర్ బస్సుల వరకే పరిమితమయ్యే అవకాశం ఉన్నది ఇట్టి గ్రీన్ ఫీల్డ్ హైవే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది కాబట్టి ఇట్టి విషయమై వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కరీంనగర్1 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస్ సమక్షంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు అయిన బండి సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందజేశారు. ఇట్టి విషయాన్ని తప్పకుండా ఢిల్లీ పెద్దలు అయినా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కారికి తెలియజేసి ఇట్టి విషయమై తప్పకుండా చర్యలు చేపట్టే విధంగా బ్రిడ్జి హైట్ పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలంకాని పేట అప్పలరావుపేట, వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

రఘునాథపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని జనగామ జిల్లా కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామంలో పరిశుభ్రతపై తీసుకోవలసిన చర్యలపై గ్రామ పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు సైనికుల పని చేయాలని ఆమె కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపెట్టాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయని చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన భాగవత రవికుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు దీంతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మంజూరైన రూపాయలు 16 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ ఆధ్వర్యంలో చెక్కుని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న, నాయకులు భూక్య సురేష్, బాధవత్ పెద్ద వీరు, ముత్యం భద్రయ్య, తేజవత్ భద్రు, మాజీ ఉప సర్పంచ్ బాధవత్ రవితేజ, మాజీ వార్డు సభ్యుడు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్, ఇస్లావత్ భద్రు రాంసింగ్, తేజవత్ శివ, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్, బాధవత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలపై ఆపరేషన్ కగర్ హత్యాకాండను ఆపివేయాలి

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని డీటీఎఫ్ జిల్లా కన్వీనర్ జనగాం కుమారస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివాసీ హక్కులు కార్పొరేటీకరణ కగార్ హత్యాకాండ కాల్పుల వివరణపై ఈ నెల 24న అంబేద్కర్ భవన్‌లో నిర్వహించతలపెట్టిన బహిరంగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ మధ్యభారతంలో ఆదివాసీలను రెండున్నర దశాబ్ధాలుగా ప్రభుత్వాలు కార్పొరేట్‌ల కోసం వేటాడుతూ హత్య చేస్తున్నాయన్నారు. అక్కడ ఉన్న కోట్లాది విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. ఆదివాసీ ఉద్యమాలు బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో సల్వాజుడం, గ్రీన్‌హంట్, సమాదాన్ ప్రహార్



ఆపరేషన్ పేర్లతో పాశవికమైన హత్యాకాండ కొనసాగిస్తున్నారని 70 ఎన్‌కౌంటర్లలో 600లకు పైగా ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత్య చేసిందన్నారు. 25 రకాల ఖనిజాలు, అటవీ ప్రాంత భూముల్లో నిక్షిప్తంగా ఉండటం జల్‌జంగన్ జమీన్, హమారా నినాదంతో కొమురం భీమ్ సారథ్యంలో ఆదిలాబాద్ అటవీ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు ఆనాడు నిజాం ప్రభుత్వాన్ని కుదిపి వేసిందన్నారు. తర్వాత కాలంలో వచ్చిన నక్సల్‌బరీ తెబాగా, వాయిలార్ సాయుధ రైతాంగ పోరాటం శ్రీకాకుళం, ఆదివాసీలు గిరిజన సాయుధ ప్రతిఘటన పోరాటాలు కావచ్చు, పాలకులు ఆదివాసీల వైపు దృష్టి కావించడానికి కొన్ని చర్యలు తీసుకోవడానికి దోహనం చేశాయి. ఆదివాసీల హక్కులు వారి సంక్షేమం కోసమై పోరాటాలు చేస్తున్న ఉద్యమకారులను బూటకపు ఎన్‌కౌంటర్లో హతమారుస్తు న్నారన్నారు. వీటన్నింటిని వ్యతిరేకిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీబావ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌సి కోఆర్డినేటర్ పి.రమేష్‌చందర్, కేషోజు లక్ష్మయ్య, వెంగల్‌రెడ్డి, కాంతారావు, సారంగపాణి, జమంత్, సందాని, రాజేందర్‌లు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టి విజేతలుగా నిలిచిన వారిక మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్ బండి రుచిత జ్ఞాపకార్ధంగా ఫ్రైజ్ మనీని అందించారు.

## పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నాయకులుపట్టణంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర లో భాగంగా పోచమ్మ తల్లిదేవాలయ డెవలప్మెంట్ కమిటీ నాయకులు దేవాండ్ల రాంబాబు, కొలువుల వెంకటేష్‌లు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి. రవికుమార్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, కార్యదర్శులు గిరిగాని రమేష్,మ్నోట రవి పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిసవ్వద్దు

ఖానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ రఘుపతి అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో శనివారం రాత్రి పోలిసుల ఆధ్వర్యంలో కళా జాగృతి కార్యక్రమాన్ని పోలిస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కళాజాగృతిలో గ్రామస్తులకు గంజాయి, డ్రక్స్, గుట్కా లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను కళాబృందం ద్వారా వారికి వివరించారు. రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, మూడనమ్మకాలపై కూడా మ్యాజిక్ షోలు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే డాయల్ 100కు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇంచార్జి ఏఎస్ఐ నాగమణి, హెడ్‌కానిస్టేబుల్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోమ్‌గార్డు శ్రీనివాస్, విక్రమ్, రాజు, నారాయణ, చిరంజీవి, కానిస్టేబుల్ రవి, సుమన్, రమేష్, సీతారాం, లింగమూర్తితో పాటు పాల్గొన్నారు.



## ఉధృతంగా పాఖాల మత్తడి

ఖానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పాఖాల సరస్సు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకొని జలకళను సంతరించుకొని గత రెండు రోజులుగా మత్తడి పడుతుంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదల వల్ల మత్తడి ఫీటున్నర ఎత్తుతో ఉధృతంగా మత్తడి ఉధృతంగా పోస్తుంది. పర్యటకులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఖాల గేట్లను మూసివేశారు. మత్తడి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అశోక్‌నగర్ లోలెవల్ బ్రిడ్జిపై వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నందున అటువైపు వెళ్లే వాహనాలను ఖానాపురం మీదు నుండి కొత్తగూడవైపు మళ్లించారు. ప్రజలు పర్యటకులు, అధికారులకు సహకరించాలని ఎస్ఐ రఘుపతి కోరారు. యువకులు కూడా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కాల్వల ప్రాంతాల వద్ద ఉండరాదని అన్నారు. ఒక రోజు సంతోషాన్ని చూసుకుంటే మన కుటుంబ సభ్యులకు ఆ బాద జీవితాంతం ఉంటుందని ఇలాంటి విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షునిగా పుట్టపాక రాజేందర్ ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక రాజేందర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిఐటియు మహాసభ సమావేశం జరిగిందన్నారు. అందులో రెండో సారి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. సిఐటియు కార్మికుల సమస్యల పరిష్కరించే విధంగా నిరంతరం పాటుపడుతానన్నారు. ఈ ఎన్నిక సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగుల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకయ్య ఆధ్వర్యంలో ఎన్నిక జరిగిందన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షానికి కూలిన పూరిగుడిసె

చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



భారీ వర్షాలకు మండలంలోని పాత ముగ్గుంపురం గ్రామంలో జన్ను చంద్రయ్యకు చెందిన పూరిగుడిసె కూలినట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా తడిసిపోయింది అన్నారు దీంతో గోడలు నాని గుడిసె కోరిందన్నారు ఈ ప్రమాదంలో చంద్రయ్యా కు నష్టం వాటిల్లి ఒంటరిగా మిగిలాడన్నారు సర్వం కోల్పోయిన బాధితులని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## భారీ వర్షాలకు వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా నర్సంపేట సబ్ డివిజన్ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం వరి పంటను తెలంగాన రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో భారీ వర్షాలకు వరి పంట ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని ఎకరాకు దాదాపుగా 15000రూపాయలు పెట్టుబడి పెట్టి రైతాంగం ఆర్థికంగా నష్ట పోయారని, నష్ట పోయిన పంటలను అంచనా వేయడంలో ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులచే నష్టపోయిన వరి పంటను అంచనా వేసి ఎకరాకు రూ, 30000వేలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతుసంఘం వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ కట్కూరి శ్రీనివాస రెడ్డి, రైతులు వాగ్య, ఈరు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీపురం గ్రామంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు

దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో త్రైత సిద్దాంత ప్రభోద సేవాసమితి హిందు జ్ఞాన వేదిక వరంగల్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు చేశారు. అనంతరం పూజలు చేశారు. భగవద్గీత శ్లోక పారాయనం చేశారు. శ్రీకృష్ణప్రతిమ కొలువు ప్రాంగణం నుండి గ్రామ పురవీదుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఓంప్రకాష్, ఆచారి, కిరణ్‌చారి, హనుమయ్యా, శరత్, కట్టయ్యా, నిర్మళ, రమణాచారి, విక్రమాచారి, అక్షయ, రోహిని, శ్రీముక్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రేగొండ ఆగస్టు17 ప్రభాతవార్త :**
1998 1999 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ శ్రీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల క్రాస్ వద్ద ఉన్న భారతీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులంతా 26 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి, పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మల్లికార్జున రావు, నాగేశ్వర్ రావు, ప్రసన్నత రావు, రత్నకుమార్, శంకర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం

**- కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల**

**విద్యార్థుల, ఉపాధ్యాయులవిస్తృత సమావేశం**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 17 – ప్రభాతవార్త:**
పాల్వంచ పట్టణ పరిధి షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో త్వరలో 3నెలల్లో జరగబోయే స్వర్ణోత్సవ వేడుక సన్నాహక సమావేశంలో 15 రకాల కమిటీ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చక్రవర్తి మాట్లాడుతూ.. 1975 ఏర్పాటు అయినా గురుకుల పాఠశాలలో కిన్నెరసాని ప్రథమంఅనీ,వేల మంది ఉన్నత స్థాయి కు వెళ్లారని,ఖండాలు దాటి ఎదిగిన అందరూ హాజరైయి. కన్నతల్లి లాంటి చదివిన పాఠశాల అభివృద్ధి కోసం, గత అనుబంధం, అనుభవం పా లుపంచుకోవాలనీ కోరారు, అన్నీ రకాల కమిటీ భాద్యతతో విజయవంతం చేయాలనీ, అలాగే సమావేశం కు హాజరు అయ్యేలా గూగుల్ షిట్ లో నమోదు చేయాలనీ కోరారు. సుమారు ఈ రోజు వరకు 800మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు,గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చనిపోయిన వారికీ మోనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు, ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల కార్యక్రమం విజయవంతం కోసం సలహాలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పాత పాల్వంచ విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవం, శ్రావణమాస బోనాలు

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 17 – ప్రభాతవార్త:**



మహిళలతో కలిసి బొనమెత్తుకొన్న కొత్వాపాత పాల్వంచ రజక వీధిలోని విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ పూజలు, శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా పూజారులు సతీష్ శర్మ, సంపత్ అయ్యగార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి హోమం, కుంకుమ పూజలు, శ్రావణమాసపు బోనాలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. మహిళలతో కలిసి కొత్వాల బొనమెత్తారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు నిమ్మల భద్రం, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కందుకూరి రాము, స్థానిక మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు రంగంలో పనిచేస్తున్న అధికారుల సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లిలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం**

**నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన**

**భూపాలపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ ణ్పతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు అన్నారు. సింగరేణి శాఖకు చెందిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని ఏరియాల ఆఫీసర్స్ ప్రతినిధులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో అసోసియేషన్ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ ణ్పతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు మాట్లాడుతూ పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి) అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని, కోల్ ఇండియాలో ఇప్పటికే




గత కొంతకాలం క్రితమే రిలేటెడ్ పే చెల్లింపులు జరిపినప్పటికీ, సింగరేణి అధికారులకు ఇలాంటివి ఇంకా చెల్లించకపోవడం విచారకరం అని అన్నారు. ఇది అధికారుల వేతనంలో ఒక భాగం కాబట్టి తక్షణమే చెల్లించాలని కోరారు. పి ఆర్ పి ప్రస్తుత పరిస్థితిపై విశ్లేశించి, త్వరితగతిన చెల్లింపులు జరిగేలా అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఆఫీసర్స్, ప్రతినిధుల సూచనలు తీసుకుని నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగించాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగుతుందని, తరువాత కార్యాచరణను సమయాను కూలంగా తెలియజేస్తామని చెప్పారు. పై అధికారుల నుండి ఎలాంటి హామీ రాలేదు కాబట్టి, ప్రస్తుతం ఆందోళనను శాంతియుతంగా నల్ల బ్యాడ్జిలు ధరించి కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని సింగరేణి ప్రాంతాల ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ సింగరేణి ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిహెచ్ రాజగోపాల్, నాయకులు నజీర్, అన్ని ప్రాంతాల సింగరేణి ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రేగొండలో ఘనంగా పోచమ్మ బోనాలు

**రేగొండ ఆగస్టు 17 ప్రభాతవార్త :**



మండల కేంద్రంతో పాటు గోరి కొత్తపల్లి, రేగొండ మండలంలోని పలు గ్రామాలలో పోచమ్మ తల్లికి ప్రజలు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆదివారం గ్రామాలలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారు చేసుకొని మహిళలు పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు.



అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని గ్రామ దేవతలైన పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లికి కోళ్లు, మేకలు బలి ఇచ్చి మొక్కులు సమర్పించారు. బంధుమిత్రులతో కలిసి విందు వినోదాలు చేసుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**చిట్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన ఉడుత మోహన్ తన మొబైల్ ఫోన్ ను గత ఐదు నెలల క్రితం పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆదేశాల మే రకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా కనుగొన్నాడు. ఈ మేర కు ఎస్ఐ చేతుల మీదుగా బాధితుడికి మొబైల్ ఫోన్ అందించారు.

## జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా భద్ర య్య

**చిట్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన శనిగర పు భద్రయ్య ఎన్నికయ్యా రు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మాదిగ ఉద్యోగుల నూతన కమిటీని ఎన్ను కున్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ పాలిటి బ్యూరో సభ్యు డు, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బొడ్డు దయాకర్, ముఖ్య సలహాదారులు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం కొమురయ్య లు హాజరయ్యా రు. అధ్యక్షుడిగా ఆరిశం స్వామి, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు భద్రయ్య లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త




ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలో రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజా పోరాటాలు సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ గటికే జమున అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో రైతులకు కావలసిన ఎరువులు రుణాలు సమకూర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించకుండా వైఫల్యం చెందాయని ఈ క్రమంలో రైతాంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని కొంతమంది దళారులు దొడ్డి దారిన ఎక్కువ ధరకు విక్రయిస్తున్న పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ఉన్నతాధికారులు కలగజేసుకొని రైతులకు పంట రుణాలు ఇప్పించాలని కోరారు. మరోవైపు అధిక వర్షాల వల్ల నీరు నిలిచి దోమలు ఇతర క్రిమి కీటకాలు వ్యాపించి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతుంటే ముందస్తు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో స్థానిక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తక్షణమే నిధులను కేటాయించి పరిష్కారానికి దారి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో గుర్తించి పోరాటాలను చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాయబ్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కున్నూజ బాబురావు, నాగెల్లి కొమరయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, బుడిమే సురేందర్, అల్లి సాబ్, కర్నే సాంబయ్య, మార్త నాగరాజు, బత్తిని కుమారస్వామి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థలం లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు

## -ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



ఇంటి స్థలం లేని అర్హులైన నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవతో రుద్రంగి మండలానికి ఇప్పటికే కోట్ల అభివృద్ధి జరిగిందని, ఇంటి నిర్మాణానికి స్థలం లేని నిరుపేదలు బాధపడుతున్నరని తెలుసుకొని ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ వారికి స్థలం ఇచ్చి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారని అన్నారు. మొదటి విడుతలో 325 ఇండ్లు మంజూరు చేస్తే రుద్రంగి గ్రామానికి 225 ఇండ్లు మంజూరై అయినాయని అన్నారు. యూరియా కొరత ఉందని రాజకీయం చేస్తున్నారని, వారి హాయంలో ఇటువంటి సంఘటనలు జరిగిన మట్లాడని వ్యక్తులు ఇవాళ రోడ్లెక్కి రాద్ధంతం చేస్తున్నారని మండిపడ్డారు. రాత్రి 12 గంటలకు ఎంఎల్ఏ కు ఫోన్ చేసిన యూరియా పంపిస్తారని అన్నారు. ప్రభుత్వం వచ్చి 20 నెలలే అయితుందని, ఇంక మాకు సమయం ఉందని మాకిచ్చిన సమయంలో పనులు చేయకపోతే అప్పుడు నిలదీయాలని వారు అన్నారు. రానున్న ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, వడ్డించటోడు మనోడైతే తినడానికి కొదవ లేనట్లు ఉంటుదని, పైన ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ ఉన్నాడని, మన ఊరు అభివృద్ధికి కొదవ లేదని అన్నారు. ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు బైర గంగమల్లయ్య తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం నర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాధర్, అల్లూరి లచ్చిరెడ్డి, అంబాటి శ్రీధర్, కట్కూరి దాసు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌కాంగ్రెస్ ఫార్మసీ విభాగంలో కీలక సదస్సులు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17 ప్రభాతవార్త :







కాకతీయ యూనివర్సిటీలో ఆగస్టు 19, 20 21 తేదీల్లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మకమైన తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా కేయూ ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో ఫార్మసీ రంగంలో వస్తున్న కీలక మార్పులు, పరిణామాలపై సదస్సులు, విస్తృత ఉపన్యాసాలు నిర్వహిస్తామని కేయూ ఫార్మసీ విభాగం డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, కేయూ ఫార్మసీ ప్రిన్సిపాల్ జె. కృష్ణవేణి, సీనియర్ ప్రొఫెసర్ వై.నర్సింహారెడ్డిలు తెలిపారు. ఆగస్టు 19న మొదటి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 2.45 గంటల వరకు వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల గైనకాలజీ విభాగాధిపతి, సీనియర్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ రామా సరళాదేవి హాజరై పిసిఒడి అండాశయంలో నీటి బుడగలు, గర్భాకోశ క్యాన్సర్ రాకుండా ముందస్తు చర్యలు స్కానింగ్లపై కీలక ఉపన్యాసం చేస్తారు. మధ్యాహ్నం 2గంటల నుంచి యూఎస్ఏలోని టెక్సాస్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డి.సాంబరెడ్డి స్టెరాయిడ్స్ పనితీరు వాటి దుష్ప్రలితాలపై కీలక ప్రసంగం చేస్తారు. ఆగస్టు 20న రెండోరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి 2.30గంటల వరకు ములుగు ప్రభుత్వ మెడికల్ కళాశాల హెచ్వోడీ ప్రొఫెసర్ వి.చంద్రశేఖర్ హాజరై లంగీవీటి అండ్ సస్టైనబుల్ హెల్త్ అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేస్తారు. హైదరాబాద్ బిట్స్ పిలానీ ప్రొఫెసర్ నితీశ్ గుప్తా మధ్యాహ్నం 2.30 గంటల నుంచిసాయంత్రం 3గంటల వరకు వివిధ రకాల ఇన్ఫెక్షన్లు వాటి చికిత్స అనేఅంశంపై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3.45గంటల నుంచి సాయంత్రం 4.15గంటల వరకు ఐఐసీటీ హైదరాబాద్ సీనియర్సైంటిస్టు ప్రొఫెసర్ లింగయ్య నాగరపు హాజరై ఇండియన్ ఫార్మవిజన్ ఇన్నోవేషన్ అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. హైదరాబాద్లోని పల్స్ ఫార్మస్యూటికల్ సైంటిస్టు, కేయూ రిటైర్డు ఫార్మసీ ప్రొఫెసర్ రాంబాబు దేవరాజు హాజరై భవిష్యత్లో కొత్త ఔషధాలు కనుగొనడం ఏలా అనే అంశంపై ప్రసం గిస్తారని తెలిపారు. మూడు రోజులు తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సదస్సులకు ఫార్మసీ విభాగంలో అన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు. స్కాలర్లకు, ఫార్మాడీ విద్యార్థులకు, ఫార్మసీ విద్యార్థులకు సదస్సు ఎంతో ఉపయోగపడుతోందని వారు తెలిపారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

## ఇద్దరికీ తీవ్ర గాయాలు



చందుర్తి, ఆగస్టు 17: ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి లో ఆదివారంరోడ్డు ప్రమాదం జరిగింది, కోరుట్ల- వేముల టవాడ ప్రధాన రహదారిపై బజాజ్ డిస్కవరీ ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తుండగా మూడపల్లి బస్టాండ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో నర్సింగాపూర్ వైపునకు రోడ్ క్రాస్ చేస్తుండగా వేములవాడ వైపు వెళ్లే కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను ద్విచక్ర వాహనం ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కిషన్, చరణ్‌లకు గాయాలు కాగా కిషన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన ఇద్దరు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘ భవనం వద్ద నుండి బస్టాండ్ వద్దకు ప్రధాన రోడ్డుపై శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి ఉట్టితోశోభాయాత్ర నిర్వహించారు. ఒగ్గు డోలు కళాకారుల విన్యాసాలతో, చిన్నారుల కోలాటం, డీజే చప్పుళ్ళతో, యువతీ యువకుల నృత్యాలతో బస్టాండ్ వద్దకు చేరుకు న్నారు. శోభా యాత్రలో చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలు ఆకట్టుకున్నారు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే వేడుకలో పలువురు యువ కులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనడానికి యువకులు ఎంతో ఆసక్తి చూపారు. బస్టాండ్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్టి కొట్టడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్ర మంలో యాదవ సంఘం అధ్యక్షులు సందవేని గంగయ్య, ఉపాధ్యక్షులు సందవేని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కోశాధికారి కాల్వ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ అధ్య క్షులు ఆవుల లచ్చన్న, కాల్వ శీను ,మారం తిరుపతి, మారం మహేష్, ఆవుల రాజశేఖర్, వేల్పుల రాము ,కాల్వ గంగన్న, రేపవేణి మల్లయ్య పోలగాని నాగయ్య జక్కుల గంగయ్య, యాదవ సంఘం ,యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం కలసి ముందుకు సాగుదాం









**గట్టుప్పల్ ప్రభాతవార్త**

ఈ ఎల్ వి ఫౌండేషన్ అధినేత భాస్కర్హైదరాబాద్ సమీపంలోని ఒక చిన్న గ్రామం నుంచి నా వినమ్ర ఆరంభం జరిగింది. అక్కడి నుంచి అనేక మంది ఎదుర్కొంటున్న సవాళ్లను నేను దగ్గరగా చూసాను. ఆ అనుభవమే సమానమైన, సమృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించాలనే నా అచంచలమైన సంకల్పానికి పునాది అయింది. 2009లో స్థాపించబడిన నిలిజు బిళివీగేశి రెండు ముఖ్యమైన లక్ష్యాలతో ఏర్పడింది: రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలవడం మరియు ఆ విజయాన్ని సమాజ అభ్యున్నతికి వినియె ాగించడం. వైవిధ్యమే మా ఎదుగుదలకు మూలస్తంభం. రియల్ ఎస్టేట్తో మొదలైన మా ప్రయాణం, విద్య, అతిథ్యసత్కారం, సినిమా నిర్మాణం, ఈవెంట్స్, వినోదం, ఆధునిక భద్రతా సేవలు, మైనింగ్, ఆరోగ్యరంగం వరకు విస్తరించింది. అయితే మా దృష్టి ఇక్కడితో ఆగిపోదు. ప్రతి రోజు అవసరాల నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల వరకు, అన్ని రంగాలలో నిలిజు బిళివీగేశి తన ముద్ర వేసి, లక్షలాది ఉద్యోగావకాశాలు సృష్టించి, అనేక మంది కలలను నెరవేర్చే భవిష్యత్తు మా స్వప్నం. నిలిజు బిళివీగేశిను ఉద్యోగులు అత్యంత ఇష్టపడే సంస్థగా నిలిపింది దాని సంస్కృతి. ఇక్కడ ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. సామాజిక బాధ్యత మా ప్రధాన తత్వాలలో ఒకటి. ఉచిత క్యాన్సర్ చికిత్స, ఉచిత తాగునీరు, కోవిడ్ సమయంలో సహాయం, కేరళ వరద బాధితులకు సహాయం, ఉచిత విద్య, ఉచిత అంబులెన్స్ సేవలు, పవిత్ర స్థలాల అభివృద్ధికి తోడ్పాటు – ఇవన్నీ సమాజానికి తిరిగి ఇవ్వాలనే మా నిబద్ధతకు ప్రతిబింబం. ముందు చూపుతో, నిలిజు బిళివీగేశి వృద్ధి, ఆవిష్కరణ, సానుకూల ప్రభావం పట్ల ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది.!!! కలసి ఒక ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి మాతో చేరాలని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

# యదేచ్చగా ఇసుక ను తోడేస్తున్న అక్రమార్కులు





**గుండాల ,ఆగస్టు 16 ప్రభాతవార్త**

: గుండాల మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగుతుంది .ప్రభుత్వం ఒకవైపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఎటువంటి ఇసుక కొరత ఏర్పడకుండా పక్కా ప్రణాళికతో ఇసుకను సరఫరా చేసేందుకు సన్నద్ధం అవుతుంది. ఇది ఇలా ఉంటే మండలంలోని బండ కొత్తపల్లి గ్రామం నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగుతుంది ఈ గ్రామంలోని బిక్కేరు వాగు నుంచి రాత్రి వేళల్లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండానే దర్జాగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇటీవల విధుల్లో చేరిన ఎస్సై ప్రత్యేక దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాపై కొరడా జల్పించేందుకు రంగంలో దిగడంతో అక్రమార్కులు అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. గత కొంతకాలంగా బండ కొత్తపెల్లి బిక్కేరు వాగు నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని ఆ గ్రామ స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా సాహసం చేసి ఇసుక అక్రమ రవాణా పై సంబంధిత అధికారులకు సమాచారం చేరవేస్తే ఫిర్యాదారుల పేర్లే అక్రమార్కులకు తక్షణమే చేరుతుండడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారుతుంది. ఇసుక దోపిడీపై ప్రభుత్వం తరచూ గట్టిగా హెచ్చరికలు జారీచేసినా, గ్రామీణ ప్రాంతాల్లో మాఫియా పంజా విప్పి దోపిడీకొనసాగిస్తూనే ఉంది. ప్రధానంగా గుండాల మండలంలోనిబండకొత్తపల్లి బిక్కేరు వాగు ప్రాంతం ఇసుకమాఫియాకు కంచుకోటగా మారింది. ప్రభుత్వం పేదలకు ఇండ్ల నిర్మాణానికి సహకారంఅందించాలనే సంకల్పంతో ఇసుకను ఉచితంగా సరఫరాచేయాలనే నిర్ణయం తీసుకుంది. కానీ, ఆ పేరుతోనేమాఫియా అడ్డదిడ్డంగా రవాణా చేస్తోంది. లబ్ధిదారుల కోసం అనుమతులు పొందిన కొద్దిమందిపేర్లను బహిరంగంగానే వాడేస్తూ, పెద్ద ఎత్తున ట్రాక్టర్లు అక్రమంగా నడుస్తున్నాయి. రాత్రి వేళల్లో ప్రత్యేకంగా ట్రాక్టర్ కాన్వాయ్ల రూపంలోట్రాక్టర్లు బయలుదేరుతున్నాయి. ఈ గ్రామం నుంచి మండల పరిధితో పాటు ఇతర మండలాలకు జోరుగా ఇసుక అక్రమ రవాణా రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతుంది.

# బీబీనగర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**బీబీనగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

బీబీనగర్ పట్టణ అభివృద్ధి పై బీఆర్ఎస్ పార్టీ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్ పై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. పది ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీబీనగర్ పట్టణానికి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పట్టణ అభివృద్ధి కోసం మూడు కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్తగా డ్రామా ఆడుతున్నారని అన్నారు. బీబీనగర్ పెద్ద చెరువులో డ్రైనేజ్ నీరు కలవకుండా కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులపై విమర్శలు చేసి తమ విమర్శల వల్లే పనులు మొదలైనట్టు చెప్పుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిరుపేదలకు ఇవ్వకుండా నేడు డబుల్ బెడ్ రూమ్ ల పై మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉన్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోడ్లను బాగుచేసి, కొత్త రోడ్లను వేయడంలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ వద్దగల ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఉన్నదని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన చర్యలు తీసుకుంటుందని దానికి అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ధనాన్ని నిరుపయోగంగా మారుస్తూ డంపింగ్ యాడ్ లు నిర్మించినది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అన్నారు. దీనిపై బీఆర్ఎస్ సమాధానాలు చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి ఏనాడు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెంది కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ ఎన్ రసాయన పరిశ్రమ కాలుష్యం వెదజల్లుతుంటే పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏమీ చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాలుష్యంపై మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రసాయన పరిశ్రమను ఎత్తివేయాలని ధర్నా చేసింది అని గుర్తు చేశారు. గత సంవత్సరాలలో వెంచర్లల్లో పార్కు స్థలాల లను అమ్ముకున్న వారే నేడు మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇంటి నంబర్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో స్మశాన వాటికలను ఏర్పాటు చేయలేకపోయారు చెప్పాలని అన్నారు. బీబీనగర్ పెద్ద చెరువు సుందరీకరణ తో పాటు చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కొత్త డ్రామాలు మొదలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ తప్పుడు ప్రచార మాటలు నమ్మరని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు.



గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## రైతులకు యూరియా ఇవ్వాలని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయింపు

*... ఆగస్టు 17 ప్రభాతవార్త కేసముద్రం*

..... కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మండల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరా చేయలేక చేతులు ఎత్తేసిన రైతు ద్రోహి రేవంత్ సర్కార్ అని యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని రైతులకు నాణ్యమైన కరెంటు మరియుయూరియా అందించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. రైతులకు యూరియాను వెంటనే నిబంధనలు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండగల చేసుకున్నారు అని కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోజుల తరబడి పడి కాపులు పడుతున్నారని అన్నారు



సరిపడా యూరియా అందించేంతవరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తారని అన్నారు. రైతులకు కరెంటు యూరియా అందించని కాంగ్రెస్ సర్కార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ధనసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న కేసముద్రం విలేజ్ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్ ఇంటికన్నె సర్పంచ్ రమేష్ యనమల ప్రభాకర్ , బానోత్ వెంకన్న నాయక్,కొమ్ము రాహుల్ సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి వల్లందాస్ రవి రడం శ్రీనివాస్ సాయి ఏకరాజ్యం మాజీ ఎంపీటీసీ చందు నాయక్ కడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్య చేసుకునే వ్యక్తిని కాపాడిన పోలీసులు

*. కేసముద్రం ఆగస్టు 17 ప్రభాతవార్త*

భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించగా సమాచారం అందుకున్న కేసముద్రం బ్లూ కోట్ పోలీసులు స్పందించి ప్రాణాలను కాపాడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ కు చెందిన బండి బాలు అనే వ్యక్తి కేసముద్రం రైల్వే స్టేషన్ లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు 100కు డయల్ చేసి చెప్పాడు. వెంటనే స్పందించిన బ్లూ కోట్ సిబ్బంది ఏండీ అలిమ్, రామకృష్ణ స్పందించి వెంటనే సంఘటన స్థలికి చేరుకొని రైలు పట్టాలపై పడుకున్న బాలును అక్కడనుంచి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. అనంతరం అతని సమస్యను అడిగి తెలుసుకోగా, తన భార్య కాపురానికి రావడం లేదని చెప్పడంతో, ఆమెతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి తాము కృషి చేస్తామని చెప్పి బాలు సమీప బంధువుకు సమాచారం ఇచ్చి అతనికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు



## ఈ బస్టాండు సొగసు చూడ తరమా బురదమయంగా మారినా పట్టింపేది?



*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

గూడూరులోని ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం అధ్వాన్నంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రాంగణమంతా బురదమయంగా మారి ప్రయాణీకులకు అసౌకర్యంగా తయారైంది. బస్టాండ్ గేటు నుండి ప్లాట్‌ఫామ్స్ వరకు గుంతలు, బురదతో నిండిపోయి ఉంది. బస్సుల కోసం వచ్చే ప్రయాణీకులు లోనికి వెళ్లాలంటే బురదలో నడుస్తూ ఇబ్బంది పడుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఆర్టీసి వారికి ప్రయాణీకుల సౌకర్యం పట్ల ఏ విధమైన సానుకూలత ఉందో ఈ బస్టాండు దుస్థితి చూస్తే తెలిసిపోతుంది. వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి ఈ పరిస్థితి నెలకొని ఉంటున్నా ప్రాంగణం బురదమయం కాకుండా కనీస చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బురద కారణంగా బస్టాండ్‌లోని ప్లాట్‌ఫామ్స్ వరకు బస్సులు వెళ్లలేని పరిస్థితిలో బురద లేకుండా కాస్త మెరుగ్గా ఉన్న చోట దూరంగా ఆపుతున్నారు. కొందరు డ్రైవర్లయితే బస్సులు లోనికి తీసుకువెళ్లాలంటే భయపడి బయటనుండే వెళుతున్నారని ప్రయాణీకులు చెపుతున్నారు. ప్రాంగణాన్ని సిసి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని ఒకవైపు స్థానిక అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటుండగా ఆ పనుల జాడే లేదు. సిసి మాట దేవుడెరుగు కనీసం మొరమో, క్రషర్ డస్ట్‌తోనో గోతులు పూడ్చి, బురద లేకుండా చేసే చర్యలకు కూడా ఆర్టీసి వారు ముందుకు రాకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బురదలో ప్రయాణీకుల ఇబ్బందులు చూస్తూ కూడా పట్టనట్టు వ్యవహరించడం సరికాదంటున్నారు. ప్రతినిత్యం వందలాది బస్సులు ఈ మార్గంలో తిరుగుతుండగా ఆర్టీసి వారికి ఆదాయం కూడా బాగానే ఉంటున్నదని, అద్దె మడిగెల ద్వారా కూడా ఆదాయం లభిస్తున్నదని, అలాంటప్పుడు బస్టాండ్ పరిస్థితిపై ఎందుకు దృష్టి సారించలేకపోతున్నారని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల వరసగా కురుస్తున్న వర్షాలు ఇంకా కొనసాగే పరిస్థితి ఉన్నందున బస్టాండ్ ప్రాంగణం మరింత ఇబ్బందికరంగా మారకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏడు బావులలో గల్లంతైన యువకుడి మృతుదేహం లభ్యం

*గంగారం ఆగస్టు 17 ప్రభాతవార్త*




ఏడు బావుల జలపాతంలో శనివారం రాత్రి గల్లంతైన విషయం తెలిసిందే ఎట్టకేలకు గంగారాం ఎస్ ఐ రవికుమార్ గజ ఇతగాళ్లను పెట్టి ప్రవీణ్ కుమార్ మృతు దేహాన్ని వెలికితీశారు గంగారం మండలం పందెం శివారులో ఎడుబావుల జలపాతంలో ఇది ప్రమాదకరమైన జలపాతం సందర్శనకు ఎలాంటి అనుమతులు లేవని గూడూరు సిఐ సూర్యప్రకాష్.గంగారం ఎస్ ఐ రవికుమార్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పర్యాటకులు పోలీసుల కాళ్లు కప్పి జలపాతం వద్దకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు.శనివారం జరిగిన సంఘటన గంగారం ఎస్ ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా జెన్నారం గ్రామానికి చెందిన పమర్తి ప్రేమ్ కుమార్,(24)ఐటీ ఐ పూర్తి చేసి హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు ఇటీవలే ఇంటికి వచ్చిన ప్రేమకుమార్ ను సందీప్ బావమర్ది శనివారం ఎడుబావులకు వెల్దామని ఇద్దరి కలిసి వెళ్లారు జలపాతనికి పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పర్యాటకులు పోలీసుల కళ్ళుగప్పి వెళ్లి ఫొటోలు దిగుతున్న సమయంలో ప్రేమ్ కుమార్ జారీ బావిలో పడిపోయాడు అప్పటికే చీకటి పడుతుండగా సందీప్ ఎంత వెతికన దొరకలేదు సందీప్ తిరిగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులకు తెలియజేయడం తో వారు గంగారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆదివారం ఉదయం గంగారం ఎస్ ఐ రవికుమార్ జలపాతన్ని సందర్శించి గజ ఇతగాళ్ల తో మృతు దేహాన్ని వెలికితీసి కుటుంబ సభ్యులకు ముట్టజెప్పారు మృతుడు ప్రేమ్ కుమార్ తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలిష్ వారి విజ్ఞప్తిగంగారం మండలం పందెం చివరలో ఉన్న ఎడుబావుల జలపతన్ని మూసివేయడం జరిగింది ఎవరుకుడు పోలీసుల కళ్ళు కప్పి జలపాతం సందర్శనకు వెళ్లి ప్రాణాల పోగొట్టుకోవద్దు అని గంగారం గూడూరు సి ఐ సూర్యప్రకాష్,గంగారం ఎస్ ఐ రవికుమార్,లు పర్యాటకులు పోలీస్ వారికి సహకరించవల్సిందిగా కొరనైనది

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కేసముద్రం ఆగస్టు 17 ప్రభాతవార్త*

మండలంలోని కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జాన్ స్కూల్ .20092010 పూర్వ విద్యార్థులు అందరు కలిసి సమావేశం నిర్వహించుకున్నారు. అనంతరం సెయింట్ జాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ శ్రావణ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించుకుని పాఠశాలలో చదివిన తన స్నేహితుల మధ్య తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరిని ఒకరిని ఆప్యాయతంగా పలకరించుకొని వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో క్రమశిక్షణతో మాకు బోధించిన విద్యను నేర్పించడం వల్లే ఈరోజు మేము ఒక స్థాయిలో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, కొప్పుల శంకర్, కుమార్, లాల్ బహదూర్, నాజియా, చైతన్య, దూరతి, రాకేష్ ,శ్రవణ్ దీప్తి, సాయి, స్వప్న సతీష్ శ్రీధర్ , కార్తీక్ , మావ్య ,తదితరులు పాల్గొన్నారు



## యూరియా సరిపడా సరఫరా చేయాలి

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

రైతు అవసరాలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్, ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేసారు. గూడూరులోని సిపిఐఎంఎల్ ఎన్డీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ యూరియా కొరకు రైతంగం నెలరోజులుగా తమ పనులు మానుకొని విక్రయ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి పడిగాపులు పడుతున్నారని అన్నారు. రైతుల సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఇప్పటికైనా యూరియా ఇబ్బందులు తొలిగించే దిశగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే పెద్దెత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జోగ రణధీర్, జిట్టబోయిన రాంచ ంద్రు, దొంతోజు ఉపేందర్, గుండె శ్రీను, గొగ్గెల రాంబాబు, యాకయ్య, మధు సురేందర్, శ్రీను, మహేష్, నరేష్ పాల్గొన్నారు.




## బస్టాండు ప్రాంగణంలో నాటు వేసి నిరసన

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*



గూడూరు ఆర్టీసి బస్టాండు దుస్థితిని నిరసిస్తూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. బురదమయంగా మారిన ప్రాంగణంలో వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న బస్టాండ్ ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయం కావడంతో ఇక్కడి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు బస్సులు ఎక్కాలంటే ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బస్సు ఎక్కలేని పరిస్థితి ఉందని అన్నారు. బస్టాండు ప్రాంగణ దుస్థితిపై పత్రికల్లో, మీడియాలో కథనాలు వస్తున్నా స్పందన లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని బస్టాండు ప్రాంగణాన్ని సిసి చేయించి ప్రయాణీకుల ఇబ్బందులు తొలిగించాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కంకర వేశారు... బీటీ వేయడం మరిచారు..!!

**- ఈ దారుల్లో నరకం చూడాల్సిందే..!**

**- కంకర కుప్పలు.. బురదమయంగా రోడ్లు**

**- ఇబ్బందుల్లో ప్రయాణీకులు**

నర్మెట, ఆగస్టు 17 ప్రభాతవార్త :





ప్రజల సమస్యలు అంటేనే అటు ప్రజాప్రతినిధులకు గానీ.. అధికారులకు పట్టదా అనే సందేహం వ్యక్తమవుతుంది... ప్రజలు నిత్యం వెళ్లే వారి రహదారుల విషయంలో ఎన్నో వ్యయప్రయసలకోర్చి వారి వారి ఇళ్లకు లేదా పట్టణాలకు వెళ్లాల్సిన దుర్భర స్థితి నెలకొంది. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజాప్రతినిధులు ఆయా మండలాల్లోని పలు గ్రామాలు తండాలకు వచ్చి ఓట్లను దండుకొని వెళ్లుతుంటారే తప్పా వారి సమస్యలపై ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా గ్రామాల్లోని తండావాసులు వారి ఆవేదన తెలిపారు. ఇక అధికారుల మాటకు వస్తే... ఏప్రజాప్రతినిధి వస్తే ఆ నాయకుడి వెంట వస్తారే తప్పా ఏనాడూకూడా ప్రజా సమస్యలు తీర్చేందుకు తండాల వంక తొంగిచూడరనే వాదనలు కూడా ఉన్నాయి...

నర్మెట మండలంలోని పలు తండాలకు గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేక ఇటు గిరిజనులు అటు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చిత్తడే చిత్తడి. రోడ్లన్నీ బురదమయం దీంతో వాహనాలు కదలవు... నడక నరకయాతనే.... ఇక విషపురుగులు కాటేసినా, ప్రమాదాలు సంభవించినా.... గర్భిణీలు వ్యాధిగ్రస్తులు, విషపురుగుల బారిన పడిన వ్యక్తులు ఆసుపత్రులకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సిందే. ఇక రైతులు పండించిన తమ ధాన్యాన్ని మార్కెట్ కు తరలించాలన్నా ఆ దేవుడి మీదే భారం వేయాల్సిన పరిస్థితి. ఇక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 వాహనం ఆయా తండాలు, గ్రామాలకు రావడానికి సైతం ఏమాత్రం వీలు లేకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. నర్మెట-జనగామ ప్రధాన రహదారి నుండి గుంటూరుపల్లి కి వెళ్లాలన్న... ఆగాపేట నుండి రత్నతండా, హనుమంతపూర్ నుండి రాళ్లబాయి తండా, కన్నెబోయినగూడెం నుండి ధరావత్‌తండా... మల్కపేట నుండి లుంబియాతండా, జనగామ-నర్మెట ప్రధాన రహదారి నుండి తాళ్లతండా, నర్మెట్ట మచ్చుపాడు రహదారి నుండి ఇప్పలగడ్డకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జనగామ నర్మెట ప్రధాన రహదారిలో హనుమంతపూర్ తాళ్ల తండా నుండి సమీపంలోని తండాకు సైతం కంకర పరిచి వదిలివేశారు. దీంతో రోడ్లు మరింత ప్రమాదంగా మారాయి. కాగా, ఇవన్నీ రెండు మూడు కిలోమీటర్ల లోపువే కావడం గమనార్హం. ఇప్పటికైనా మండలంలోని తండాల ప్రజలు ప్రయాణించే రహదారుల దుర్భర స్థితిని తొలగించి వారి సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.





## కోటగుళ్లలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల పూజలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి, వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.





## భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**-ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రమాధాలు సంభవించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎడ్జెర్ల చెరువు, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలిపేలా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివారం ఉండరాదన్నారు. అదేవిధంగా ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువుల కాపరులు అటువైపు వెళ్లరాదని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాద్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ పరిశీలనలోన ఎస్పి వెంట సీఐ రాజ్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# రైతులకు భీమా.. కొండంత ధీమా..

**- రైతు కుటుంబాలకు ఆర్థిక ఆసరా**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైతు అకాలమరణం సంభవించినప్పుడు రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవితబీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని, ఏకారణంతోనైనా రైతు చనిపోతే, నామినీకి ఎల్ఐసీ నుంచి 10రోజుల్లోగా 5లక్షలబీమా పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒక్కో రైతు కోసం ప్రభుత్వ మే 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5లక్షల రూపాయలను బీమాగా అందిస్తోందన్నారు. జనగామ జిల్లాలో 198072 మంది రైతులు పాసుపుస్తకాలు కలిగివున్నారని, రైతుభీమా పథకం క్రింద 127418 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా 7,240మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాగా, అందులో 4194 మంది రైతుభీమా క్రింద నమోదు చేసుకున్నారని, ఇది వరకు భీమాకోసం నమోదు చేసుకున్న రైతులుకు 91.08శాతం రెన్యూవల్ కూడా జరిగిందన్నారు. 18ఏళ్ళ నుంచి 59ఏళ్ళలోపు వయసు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులని, ఆధార్‌కార్డుపై నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. ప్రతీ ఏడాది కూడా ఆగస్టు 15నే ప్రామాణికంగా తీసుకుని పేర్లను నమోదు చేసుకుంటారని, పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతీరైతుకు రైతుబీమా పథకం వర్తిస్తుందన్నారు. ఎకరం భూమి ఉన్న రైతునుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన బీమా వర్తిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో రైతుభీమా కింద అర్హులుగా నమోదు చేసుకునేందుకు గడువు ముగిసిందని, జూన్ 5వ తేదీవరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగణించారన్నారు. సీసీఎల్ఏ(భూభారతి)లో లేని భూములున్న రైతులకు బీమావర్తింపు ఉండదని, తాజా సర్క్యూలర్‌లో స్పష్టం చేశారు. ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయని, అయితే పేరునమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలని, చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలన్నారు. కాగ, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారికి ఎంతో అండగా భీమా ఉపయోగపడుతుందన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

గార్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ సూచించారు. ఆదివారం మండంలోని రామాపురం లోలెవెల్ వంతెన, సీతంపేట పెద్దచెరువులను సందర్శించారు. గ్రామస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడానికి సిద్దంగా ఉండాలని సూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు మండలస్థాయి బృందంతో కలసి చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యాత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, డాక్టర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు నాగరాజు, కృష్ణవేణి, శారధ, ఎంపిడివోలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.